
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 20, ఫిబ్రవరి 2026 16 పేజీలు




## కొత్త పాలకవర్గాలపై
# కోటి ఆశలు..

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : కొత్త పాలకవర్గాలకు పట్టణాలలో నెలకొన్న సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పాలకవర్గాలు కొలువుదీరిన వేళ మున్సిపా లిటీల్లో పెండింగ్ సమస్యలు తెరపైకి వస్తున్నాయి..ఏళ్ల తరబడి ఇబ్బందులతో సతమతమవుతున్న పట్టణ ప్రజలు ఇకనైనా తమ పరిస్థితి మారుతుం దన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి ఓటర్లను ఆకట్టుకున్న నాయకులకు ఈ సమస్యల పరిష్కారం సవాలుగా మారనున్నాయి. తాము గెలిచాక అది చేస్తాం ఇది చేస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయకపోతే బంగపాటు తప్పదని పలువురు ఓటర్లు హెచ్చరిస్తున్నారు.

2లో




సమస్యలతో స్వాగతం పలుకుతున్న పట్టణ ప్రజలు...
మంత్రుల సహకారంతో పట్టణాలు అభివృద్ధి చెందేనా...
రాష్ట్రంలో అధికారం మాదే కనుక నిధుల కొరత లేదంటున్న చైర్మన్లు...




2లో

ఇల్లందు సబ్ డివిజన్‌లో తహసీల్దార్ (సూర్యుడు) కార్యాలయం

# అవినీతిమయం..?

ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నాయా? లేక దళారీల అడ్డాగా మారాయా? అనే సందేహం ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ఒక మండల కార్యాలయం తీరు చూస్తుంటే కలుగుతోంది. ఇక్కడి తహసిల్దార్ గారు సామాన్య ప్రజల పాలిట ‘అందని ద్రాక్ష’లా మారగా, దళారులకు మాత్రం ‘కామధేనువు’గా దర్శనమిస్తున్నారు. దళారీ కొటరీ.. సర్టిఫికెట్లకు అదే దారి! ఆదాయ ధృవీకరణ పత్రం నుండి ఎలాంటి పత్రం ఏదైనా సరే.. ఆ దళారీ కన్ను పడాల్సిందేనని అపవాదు లేకపోలేదు. పైగా అతగాడి చెబితేనే సారు గారి సంతకం పడాల్సిందే. సామాన్యుడు నేరుగా వెళ్తే అప్లికేషన్ అటకెక్కుతుంది.

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహణ

# 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం




కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నయంత్రాంగం

2లో

పరీక్షకు హాజరుకానున్న 35,188 మంది
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 66 పరీక్ష కేంద్రాలు
మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్
రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు

ఖమ్మం ఫిబ్రవరి 19, ప్రభాత వార్త: జిల్లాలో ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, విద్యాశాఖ అధికారులందరికీ కీలక ఘట్టంగా నిలుస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 17,467 మంది పరీక్షకు హాజరు అవుతుండగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17,722 మందితో కలిపి మొత్తం 35,188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా 66 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రశాంతమైన, నిష్పక్షపాతమైన నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో పరీక్షల ప్రాముఖ్యత, ఏర్పాట్ల స్థాయి, సవాళ్లు, భవిష్యత్ ప్రభావాలపై విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.



# 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహణ.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం**

**పరీక్షకు హాజరుకానున్న 35,188 మంది విద్యార్థులు**

**ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 66 పరీక్ష కేంద్రాలు**

**మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు**

మొదటిపేజీ తరువాయి

**పరీక్షల ప్రాముఖ్యత**

ఇంటర్ పరీక్షలు విద్యార్థి విద్యా ప్రయాణంలో మలుపుతిప్పే దశ. ఉన్నత విద్య, వృత్తిపరమైన కోర్సులు, ఉద్యోగ అవకాశాలకు ఇవే పునాది. అందువల్ల ఫలితాలు వ్యక్తిగత జీవితాలతో పాటు జిల్లా స్థాయిలో విద్యా ప్రమాణాలపై ప్రభావం చూపుతాయి. ఖమ్మం జిల్లాలో పెద్ద సంఖ్యలో విద్యా ర్థులు హాజర వుతుండటం గ్రామీణ, పట్టణ నేపథ్యాల సమ్మేళనాన్ని ప్రతిబిం బిస్తుంది. ఈ వైవిధ్యాన్ని సమానంగా అంచనా వేయడమే పరీక్షల ప్రధాన లక్ష్యం.

**కేంద్రాలు సిద్ధం:**

66 పరీక్ష కేంద్రాల్లో తగిన గదులు, లైటింగ్, వెంటిలేషన్, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రతి కేంద్రంలో సిట్టింగ్ ఏర్పాట్లు, సమయపాలన, ప్రశ్నాపత్రాల భద్రతను కచ్చితంగా అమలు చేయాలి.

**భద్రత పర్యవేక్షణ :**

మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు నియమించడంతో అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపట్టారు. పలు డిపార్ట్మెంట్లకు చెందిన ఉద్యోగులను ఒక బృందంగా ఏర్పాటు చేసి పరీక్షల పనితీరును పర్యవేక్షణ చేపట్టనున్నారు. పరీక్షల సమయంలో ఆకస్మాత్తుగా తనిఖీలు, అనుమానాస్పద పరిస్థితులపై తక్షణ చర్యలు తీసుకునేలా వ్యవస్థను సిద్ధం చేశారు.

**సమయపాలన క్రమశిక్షణ :**

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కీలకం. ఆలస్యంగా వచ్చే వారికి నిబంధనల ప్రకారం మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఆలస్యంగా వచ్చే విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలి. కేంద్రాల్లో గడియారాలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల అయోమయం తగ్గుతుంది. అకడమిక్ ప్రిపరేషన్ సిలబస్ కవరేజ్, మోడల్ పేపర్లు, రివిజన్ క్లాసులు,ఇవన్నీ కొనసాగుతూనే ఉన్నాయి. ఉపాధ్యాయులు బలహీన విభాగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఫలితాలపై సానుకూల ప్రభావం చూపనుంది. మానసిక ఆరోగ్యం పరీక్ష భయం తగ్గించేందుకు కౌన్సెలింగ్, తల్లిదండ్రుల సహకారం అవసరం. సరైన నిద్ర, ఆహారం, సమయ నిర్వహణపై అవగాహన పెరగడం కీలకం.

**రవాణా వాతావరణం పరిస్థితులు :**

పరీక్షల సమయంలో రవాణా సౌకర్యాలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. వేడి వాతావరణం దృష్ట్యా తాగునీరు, ఫ్యాన్స్ వంటి సౌకర్యాలు అవసరం. ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండే సమయంలో ఏ విధంగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి, ఎంచుకున్న వాహనం ఎంత సమయం లో పరీక్ష కేంద్రానికి చేరుకుంటుంది. మార్గమధ్యమంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి. నగరాలలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకో వంటి కార్యక్రమాలు జరగవచ్చు ఆటువంటి సమయంలో ట్రాఫిక్ లో చిక్కుకొని పరీక్ష సమయానికి సకాలంలో వెళ్లడానికి ఇబ్బంది పడే ప్రమాదం ఉంటుంది అందుకే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ముందస్తుగానే ఆయా పరీక్ష సెంటర్ల సమీపంలో అద్దె రూములు తీసుకోవడం ఉత్తమం. పరీక్ష సమయాన్ని కంటే అర్ధగంట ముందు పరీక్ష కేంద్రం వద్ద ఉండే విధంగా చూసుకోవటం ఉత్తమం. పరీక్షల అంటే ఒక రోజు ముందుగానే ఎగ్జామ్ సెంటర్ ను చూసుకోవడం మంచిది. గూగుల్ మ్యాప్ వంటివి నమ్మవద్దు.ప్రశ్నాపత్రాల పంపిణీ, జవాబు పత్రాల భద్ర తఇవి సమన్వయంతో జరగాలి. ఏ చిన్న లోపం కూడా విశ్వసనీయతపై ప్రభావం చూపుతుంది.

**తల్లిదండ్రులు సమాజ పాత్ర**

తల్లిదండ్రులు ఒత్తిడి కాకుండా ప్రోత్సాహం అందించాలి. సమాజం, స్థానిక సంస్థలు ప్రశాంత వాతావరణం కల్పించడంలో సహకరించాలి. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో శబ్ద కాలుష్య, జిరాక్స్ సెంటర్ల నియంత్రణ కూడా అవసరం ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు కేవలం ఒక విద్యా ప్రక్రియ కాదు ఇది వేలాది యువత భవిష్యత్తుకు పునాది. కట్టుదిట్టమైన ఏర్పాట్లు, నిష్పక్షపాత నిర్వహణ, విద్యార్థుల సమగ్ర సిద్ధ తతః మూడు సమన్వయంతో సాగితే పరీక్షలు విజయవంతమవుతాయి. అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి ఈ పరీక్షలు విజయవంతం అయ్యేందుకు అన్ని వ్యవస్థలను కలుపుకొని పోవాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగినప్పుడు అనుకున్న ఫలితాలు సాధించవచ్చు. అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం లేకపోలేదు. ఈనెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కొత్త పాలకవర్గాలపై కోటి ఆశలు.....

**సమస్యలతో స్వాగతం పలుకుతున్న పట్టణ ప్రజలు...**

**మంత్రుల సహకారంతో పట్టణాలు అభివృద్ధి చెందేనా...**

**రాష్ట్రంలో అధికారం మాదే కనుక నిధుల కొరత లేదంటున్న చైర్మన్లు...**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** కొత్త పాలకవర్గాలకు పట్టణాలలో నెలకొన్న సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పాలకవర్గాలు కొలువుదీరిన వేళ మున్సిపాలిటీల్లో పెండింగ్ సమస్యలు తెరపైకి వస్తున్నాయి..ఏళ్ల తరబడి ఇబ్బందులతో సతమతమవుతున్న పట్టణ ప్రజలు ఇకనైనా తమ పరిస్థితి మారుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి ఓటర్లను ఆకట్టుకున్న నాయకులకు ఈ సమస్యల పరిష్కారం సవాలుగా మారనున్నాయి. తాము గెలిచాక అది చేస్తాం ఇది చేస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయకపోతే బంగపాటు తప్పదని పలువురు ఓటర్లు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది కనుక ఉమ్మడి జిల్లాలో ఏర్పడిన మున్సిపల్ కొత్త పాలకవర్గాలు కూడా అదే పార్టీకి చెందినవారు కావడంతో వారిపైన ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో, వారి ప్రోత్సాహంతో నిధులను రాబట్టి మున్సిపాలిటీలలో అనేక సంవత్సరాల తరబడి ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం తో ప్రజలు ఉన్నారు..ఈ సమస్యల పరిష్కారం కొత్త పాలకవర్గాలకు సవాల్ గా మారనుంది. మున్సిపాలిటీల నూతన చైర్మన్, వైస్ చైర్మన్లు ప్రమాణస్వీకారం చేసి నాలుగు రోజులు అవుతున్నప్పటికీ ఇంకా వారి చాంబర్లలో ఆసీనులు కాలేదు. మంచి ముహూర్తాలు చూసుకొని వారికి అండదండలు అందించిన నాయకుల సమక్షంలో వారు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు..

**ఏదులాపురం మున్సిపాలిటీలో.....**

ఎదులాపురం మున్సిపాలిటీలో 42,వేల మంది ఓటర్లు, సుమారు లక్ష జనాభా ఉన్నారు. ఈ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో ప్రధానంగా వెంకటగిరి గ్రామ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, నాయుడుపేట పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీలో ఏళ్ల తరబడి ఇండ్లు కట్టుకొని జీవిస్తున్న వారికి ఇంటి పట్టాలు క్రమబద్ధీకరణ కాలేదు. దీనివలన అనేక రకాల ఇబ్బందులు గురవుతున్నారు. సిసి రోడ్లు, డ్రైన్లు లేకపోవడం వలన వర్షాకాలంలో ప్రజలు అనేక అవస్థలు గురవుతున్నారు. మిషన్ భగీరథ మంచినీటి పైపులైన్లు కూడా అన్ని ప్రాంతాలలో కనెక్టివిటీ లేకపోవడం వలన తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో పారిశుద్ధ్య పనుల లలో పురోగతి లేదు. రైతు బజార్లు లేవు.

**మధిర మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు**

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరితగతిని పూర్తి చేసి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలి 1వ టౌన్ 2 వ టౌన్ ను అనుసంధానం చేస్తూ రైల్వే ట్రాక్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలిప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయాలి ఆక్రమణలతో ఏర్పాటు చేసుకున్న ఆవాసాలు నివాసాలను తొలగించి రహదారుల విస్తరణ చేపట్టాలి మధిర పట్టణం శివారు రాయపట్నం బ్రిడ్జి వద్ద అపరిశుభ్రత పరిస్థితులను తొలగించి గతంలో ప్రతిపాదించిన మేరకు పార్కు నిర్మాణం చేపట్టాలి పట్టణ సుందరీ కరణ చర్యలో భాగంగా తొలగించిన బడ్డీ కొట్లు చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలి పట్టణ సుందరీ కరణ పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగా అదనపు మున్సిపల్ సిబ్బందిని నియమించాల్సి ఉంది. మధిర అంబేద్కర్ సెంటర్ నుండి మడుపల్లి శివారు వరకు రహదారి విస్తరణ చేపట్టాలి దీనిలో భాగంగా వైరా నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలి విలీన గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆయా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అంతర్గత రహదారులు నిర్మాణం చేపట్టాలి పైన తెలిపిన సమస్యలన్నీ పరిష్కరించేందుకు గాను రూ.650 కోట్లతో ప్రత్యేక నిధులను ఇప్పటికే కేటాయించారు.

**కల్లూరు మున్సిపాలిటీలో.....**

అనేక ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైన్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు పుల్లయ్య బంజర ఎస్సీ కాలనీ నుండి ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ వరకు ఉన్న దాదాపు మూడు కిలోమీటర్ల దూరం మేరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి. లోకవరం పెద్ద తూము ప్రాజెక్టు నుండి రంగం బంజర వరకు మెటల్ రోడ్డు గాని సిసి రోడ్డు గానీ నిర్మాణం చేపట్టాలి.. బోడుపల్లి వద్ద కప్పల బంధం ఆయకట్టు రోడ్డు నిర్మించాలి. కోతులు, కుక్కల నుండి రక్షణ కల్పించాలి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.. పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలి.

**వైరా మున్సిపాలిటీలో..**

డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వంద పడకల ఆసుపత్రి నత్తనడకనడ నడవడం ఇప్పటివరకు ఫైర్ స్టేషన్కు ఒక సరైన కేరాఫ్ అడ్రస్ లేకపోవడం బస్టాండ్ ఎదురుగా ఉన్న రోడ్లో పాత కూరగాయల మార్కెట్ రోడ్ లో మార్కెట్ కొరకు కేటాయించిన భవనం పూర్తి కాకపోవడం వైరా ప్రాజెక్ట్ ఒక పర్యాటక ప్రాంతం ప్రాజెక్టుకు వెళ్లే దారి గుంతల మయంగా ఉండడం వైరా మున్సిపాలిటీలో ఇప్పటివరకు కూడా కొన్ని వీధులు అధ్వానంగా కనబడటం

**సత్తుపల్లి మున్సిపాలిటీలో.....**

అనేక ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైన్లు సరిగా లేవు జెవిఆర్ పార్కును సుందరీకరణ చేపట్టాలి ప్రధాన సెంటర్లలో పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలి కూడలి అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలి శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

# ఇల్లందు సబ్ డివిజన్‌లో తహశీల్దార్ (సూర్యుడు) కార్యాలయం అవినీతిమయం?

**సామాన్యుడికి శాపం, దళారీలకు వరం?**

**ఫోన్ ఎత్తరు.. ఆఫీస్‌కు రారు..**

**కానీ దళారీ చెబితే నిమిషాల్లో పని ఖాయం?**

**ఇల్లందు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేయడానికి ఉన్నాయా? లేక దళారీల అడ్డాగా మారాయా? అనే సందేహం ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ఒక మండల కార్యాలయం తీరు చూస్తుంటే కలుగుతోంది. ఇక్కడి తహసిల్దార్ గారు సామాన్య ప్రజల పాలిట ఖిఅందని ద్రాక్షఖిలా మారగా, దళారులకు మాత్రం ఖికామధేనువుఖిగా దర్శనమిస్తున్నారు. దళారీ కొటరీ.. సర్టిఫికెట్లకు అదే దారి! ఆదాయ ధృవీకరణ పత్రం నుండి ఎలాంటి పత్రం ఏదైనా సరే.. ఆ దళారీ కన్ను పడాల్సిందేనని ఆపవాదు లేకపోలేదు. పైగా అతగాడి చెబితేనే సారు గారి సంతకం పడాల్సిందే. సామాన్యుడు నేరుగా వెళ్తే అప్లికేషన్ అటకెక్కుతుంది. అదే సారు గారు మేపుతున్న ఖిదళారీ కొటారీఖి ద్వారా వెళ్తే క్షణాల్లో పని పూర్తవుతుందని పక్కా సమాచారం. ఎలాంటి సర్టిఫికెట్ కోసమైన దళారీలను ఆశ్రయించాల్సి రావడం ఇక్కడి దౌర్భాగ్యం. సారుకు సామాన్యులంటే అంటరానితనం? ప్రజల సమస్యలు వినడానికి కనీసం ఫోన్ కూడా ఆ అధికారి ఎత్తడని, దళారీ ఫోన్ చేస్తే మాత్రం వెంటనే స్పందిస్తారనేది పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది.

**టైం సెన్స్ సున్నా:**

ఆఫీస్ కు రావడంలో సారు గారికి ఏ రోజూ కచ్చితమైన సమయం ఉండదు. .. దర్శనం దుర్లభం: సామాన్యులు తమ గోడు వెళ్లబోసుకుందామని ఆఫీస్ చుట్టూ తిరిగినా, సారు గారు అందుబాటులో ఉండరు. ఒకవేళ ఉన్నా.. సామాన్యులతో మాట్లాడే తీరిక, ఓపిక ఆయనకు లేకపోవడం గమనార్హం. జీతం ప్రభుత్వం.. సేవ దళారికా? ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల జీతం తీసుకుంటూ, ప్రజలకు సేవ చేయాల్సిన అధికారి.. దళారీల కనుసన్నల్లో పనిచేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. "లైంకి ఆఫీస్ కు రానప్పుడు, ప్రజల గోడు విననప్పుడు ఈ గవర్నమెంట్ జాబ్ ఎందుకు?" అంటూ బాధితులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ఈ వింత పోకడలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, దళారీ వ్యవస్థను రూపుమాపి, సదరు తహసిల్దార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఏసీబీకి సైతం పలు ఫిర్యాదులు... ఏసీబీ డేగ కన్ను...**

సూర్యుడిపై ఏసీబీ సైతం పెట్టినట్లు పట్టణంలో చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికే ఇదే కార్యాలయంలో ఓ అధికారి ఏసీబీకి చిక్కడం అందరికీ తెలిసిన విషయమే. ఆ సమయంలోనే మరో అధికారి సైతం ఏసీబీకి చిక్కుతాడంటూ మండల వ్యాప్తంగా అందరూ ఊహించారు. ఈ అధికారి తీరుపై, సమయపాలన పాటించని విషయంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం అసహనం వ్యక్తం చేస్తున్నాడు అడ్డం పడుతుంది. సార్ వస్తున్న సమాచారాన్ని కోటి వ్యవస్థ అప్డేట్ చేసుకుంటూ సార్ వచ్చే రెండు నిమిషాల ముందే కార్యాలయానికి చేరుకోవడం ఆరోజు ఒప్పందం చేసుకు న్న పనులను చక్కా పెట్టుకొని ముట్ట చెప్పాల్సింది ముట్టజెప్పి మరి వెళ్లడం బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఆ కోటరీ వ్యవస్థకు ఆల్రెస్ కార్యాలయంలో కార్పెట్ వేస్తుండడంతో ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవడం వారు బయటకు వచ్చేంతవరకు ఎవరిని లోపటికి అనుమ తించకపోవడం జరుగుతుందంటూ గుసగుసలు వినబడుతున్నాయి ఏది ఏమైనా ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకో వాల్సిన అవసరం ప్రజలకు మేలు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# భద్రతా బలగాలకు తప్పిన ముప్పు

**మందుపాతరల గుర్తింపు నిర్వీర్యం**

**చర్ల,ఫిబ్రవరి 19,( ప్రభాతవార్త )** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భద్రతా బలగాలు రెండు మందుపాతరలను గుర్తించారు.ఎలిమిడి పూజారికాంకేర్ అటవి ప్రాంతంలోని ప్రధాన రహదారిపై బాంబ్ స్క్వాడ్ బృందం తణిఖీలు నిర్వహించగా కూబింగ్ కు వచ్చే భద్రతా బలగాలే లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన రెండు పది కిలోల బరువైన మందుపాతరలను గుర్తించి నిర్వీర్యం చేసారు.సకాలంలో గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటన ఎలిమిడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.



## క్రాంతి కళాశాలలో ఘనంగా వీడ్కోలు సభ

వైరా టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్ ఆర్ ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల లో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గలిగి సేవాభావం కలిగి అంకిత భావంతో చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పరోక్షంగా దేశ అభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో తోడ్పడాలని,. ప్రపంచ దేశాల విద్య అవకాశాలను వినియోగించు కొని ప్రపంచీకరణ నేపథ్యంలో పోటీని తట్టుకోవాలని, ఆ రకంగా మీ తల్లిదండ్రులు మంచి పేరు తేవాలని అభిప్రాయపడ్డారు. అనంతరం మొదటి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ రెగ్యులర్ కార్యక్రమాలలో చొరవ చూపిన విద్యార్థులకు, ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం విద్యార్థులు ఆట పాట నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లింగారావు, మజీద్, వేణు, నాగలక్ష్మి, చైతన్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఫోక్సో కేసు నమోదు..

వైరా టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఓ వ్యక్తిపై ఫోక్సో కేసు వైరా పోలీసులు గురువారం నమోదు చేశారు. వైరా పట్టణానికి చెందిన ఉదరపు ప్రసాద్ అలియాస్ (ఉప్పు చేప) అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వైరా పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా హోమము.



ఏన్కూరు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ఏన్కూరులోని శ్రీ కోదండ రామాలయం నందు ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా..వేద పండితులు ఇంగువ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా హోమము..పూజలు నిర్వహించారు.గ్రామస్తులు హోమము..పూజా కార్యక్రమాలలో పాల్గొని అనంతరం స్వామివారిని కను లారా తిలకించారు.శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణం కోసం హోమం.. పూజలు నిర్వహించారు.భాజా భజంత్రీలు..వేద మంత్రాల నడుమ సీతారా మచంద్ర స్వామి..లక్ష్మణ స్వామి..ఆంజనేయ స్వామి వారి విగ్రహాలకు ఉ ద్వాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామాలయం ప్రాంగణ ములో వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు.ఈ పూజ కార్యక్ర మంలో శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ని తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్

కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రా మంలో కేజీబీవీని మండల ప్రత్యేక అధి కారి ఎం.వి.మధుసూదన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా విద్యార్థినిలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను,మెనూ అమలును ఆ యన స్వయంగా పరిశీలించారు.అదే విధంగా వంటగది, నిల్వ ఉన్న సామగ్రిని తనిఖీ చేశారు.విద్యార్థినిల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు.అనంత రం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన నాణ్యమైన విద్యతో పాటు పౌష్టి కాహారం అందించాలని సిబ్బందిని ఆదే శించారు.

## సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్థం బీరువా వితరణ



కామేపల్లి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

కామేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్థం వారి కు టుంబీకులు వ్యవసాయ శాఖకు రూ.10 వేలు విలువచేసే బీరువాను వితరణగా గురువారం అందజేశారు.సాంబశివరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. వారి జ్ఞాపకార్థం వారి సతీమణి జ్యోతి, తండ్రి ముత్తయ్య,చెల్లి విజయ వ్యవసా య శాఖకు బీరువా ను వితరణగా అం దజేశారు.బీరువాను వితరణగా వ్యవసా య శాఖకు అందించినందుకు వారి కుటుంబ సభ్యులను ఏవో బి.తారా దేవి, ఏఈవో పీ.వేదిత అభినందించారు.శాలు వా కప్పి సాంబశివరావు తండ్రి ముత్తయ్య ను సన్మానించారు.సేవా దృక్పథం కలిగిన వారు అరుదగా ఉంటారని వారిని ఆద ర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి వ్యవసాయ శాఖకు అవసరమైన వాటిని వితరణగా అందించాలని ఏవో, ఏఈవో లు కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కారేపల్లి.9 ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ నివాసి జూపల్లి లాలయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.విద్యుత్ ప్రమాదంలో మరణించిన లాలయ్య దశదిన కార్యక్రమానికి గురువారం కారేపల్లి లో జరగగా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ లాలయ్యకుటుంబానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనన్న అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరావు. తోగర శ్రీను ఆదేర్ల రామారావు. అదెర్ల అంజయ్య ఎం కుమార్ తులసి మొగ్గ శ్రీరాములుసోమందుల వెంకన్న.సురపురెడ్డి శ్రీను రెడ్డి. యల్లంకి సాయి.పాలిక వీరయ్య.ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఏ సి పి సారంగపాణి నీ సత్కరించిన కట్ల సంతోష్



వైరా టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

వైరా ఏ సి పి ఎస్ సారంగపాణి ని ఏ సి పి కార్యాలయం లో టి పి సి సి కార్యదర్శి కట్లా రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం కార్యాలయానికి వెళ్ళిన వారు ఏ సి పి ని శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు కట్ల నాగరాజు,రేచర్ల నాగేశ్వరరావు రాముడు,చెరుకూరి కిరణ్,వాసిరెడ్డి రమేష్, పోలూరు సైదులు,కట్ల శ్రీ కాంత్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన కట్ల సంతోష్ ను అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు..

.పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం ఇబ్రహీం పేటకు చెందిన కాకర్ల నాగేశ్వరరావు గత ఐదు సంవత్సరాల నుండి పాల్వంచ మండలం కేపీ జగన్నాధపురం లో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానంలోని గోశాలలో పశువులను కాస్తూ, చుట్టుపక్కల పాపుల వారు చెప్పే పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. గత నెల 1వ తేదీ నాడు తెల్లవారుజామున 02.30 గంటల సమయం నుండి సదరు వ్యక్తి కనబడటం లేదు. ఈ వ్యక్తి నలుపు రంగులో ఉండి, ఎత్తు 5.3 అడుగులు ఉంటాడు. ఈ వ్యక్తి సమాచారం ఎవరికైనా తెలిసినచో తమకు కు తెలియపరచగలరని రురల్ ఎస్సై సురేష్ సెల్ నెంబర్: 8712682053 చెప్పాలని తెలిపారు.

## కోడిపందాల స్థావరంపై దాడి

పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవా ర్తా

ఎనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామంలో కోడిపందాలు వేస్తున్నారనే సమాచారం మేరకు గురువారం ఏఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి కోడిపందాల స్థావరంపై దాడి చేయగా వారిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నాలుగు మోటర్ సైకిళ్లు, రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, రూ. 16600/. నగదును పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకుని, మరి కొంతమంది పారిపోయిన వారి గురించి వెతికి పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహిత మహిళ అదృశ్యం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో వివాహిత అదృశ్యమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి... కోడిమెల సాయి తేజ తన భర్త ప్రేమతో మణుగూరు నందు నివాసం ఉంటుంది. భార్యాభర్తల మధ్య ఘర్షణ కారణంగా తన పుట్టింటికి బండిమీద వచ్చి మళ్ళీ తిరిగి మణుగూరు బయలుదేరి క్రమంలో భద్రాచలం బస్టాండ్ వద్ద దిగి ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. దీంతో మహిళ తండ్రి గంగరాజు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. మహిళా చివరిగా మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ ధరించి, ఐదు అడుగుల ఎత్తు తెలుపు రంగు కలిగి ఉందని, ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా మహిళ ఆచూకీ తెలిస్తే భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ లేదా 87126 82160 నెంబర్ ను సంప్రదించాలని ఎస్సై రామకృష్ణ తెలియజేశారు.

## ఐశ్వర్యను ఆశీర్వదించిన నాయకులు




కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:


కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన మిషన్ భగీరథ లైన్మెన్ బత్తుల మల్లయ్య విజయమ్మ దంపతుల చిన్న కుమార్తె ఐశ్వర్య నిశ్చితార్థ కార్యక్రమం గురువారం వారి నివాస గృహంలో ఘ నంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, మండల అధ్యక్షులు రాయల వీరన్న, దేవేండ్ల రామకృష్ణ, డి.వెంకన్న,టి.వీర స్వామి, ఉప్పతల వెంకన్న, మండల మిషన్ భగీరథ ఫిట్టర్ చల్ల లక్ష్మయ్య, లైన్మెన్ లు తమ్మిశెట్టి సంపత్ కుమార్, దేవేండ్ల కొండ, ఎర్రబోయిన కృష్ణయ్య, గ్రామ పెద్దలు, సంఘ ప్రతినిధులు, కాల నీవాసులు ఐశ్వర్య ను ఆశీర్వదించారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యావరణాన్ని నిమిత్తం కొత్తగూడెం కు చెందిన సుబ్రహ్మణ్యం,నాగ కుసుమాంబ దంపతులు రూ. లక్ష విరాళం సమర్పించారు. గురువారం శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దర్శన ఏర్పాట్లు గావించారు.






## గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయం

**- ఇంచార్జ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హవీలా**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

గ్రీన్ భద్రాద్రి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో పాల్గొన్న వక్తలు పర్యావరణం పట్ల అవగాహన కొరకు విద్యార్థులకు అనేక అంశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పామరాజు తిరుమలరావు వివిధ పర్యావరణ మరియు అటవీ చట్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత అన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత 14 ఏళ్లుగా భద్రాచలం పట్టణంలో వేల మొక్కలు నాటి పట్టణాన్ని పచ్చదనంగా మారుస్తున్నారని, గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయం అని



ఇన్చార్జి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హవీలా అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు, పర్యావరణ వేత్త గోళ్ళ భూపతిరావు, డా. పి. విజయరావు, రామరాజు లెక్చరర్లు సుధాకర్, శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తృణధాన్యాలు ఎటువంటి కల్తి లేకుండా అందించడమే లక్ష్యం

**- గిరి మాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, ఐటిడిఏ పిఓ**

**భద్రాచలం ప్రభాతవార్త :** గిరిజన గ్రామాలలో లభించే అటవీ ఫలాలు



మరియు ప్రజలకు ఆరోగ్యాన్ని ఇచ్చే వివిధ రకాల తృణధాన్యాలు ఎటువంటి కల్తి లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు అందించడానికి భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ ద్వారా త్వరలో గిరి మాల్ ప్రారంభించడానికి శ్రద్ధ చూపిన ఐటీడీఏ పిఓ బి. రాహుల్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం భద్రాచలం పట్టణంలోని గిరి బజార్ ప్రాంగణంలో 15 లక్షల రూపాయల వ్యయంతో మోడల్ గిరి మాల్ కొరకు అదనపు స్టోర్ రూమ్ నిర్మాణానికి ఐటిడిఏ పిఓ బి. రాహుల్, యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన పాల్గొని భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అందరికి తెలిసేలా గత సంవత్సరం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసి గిరిజనుల యొక్క పాతకాలపు ఆచారాలను ప్రపంచమంతటికి తెలిసేలా చేసినందుకు ప్రధానమంత్రి మోడీ కోటి రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులు సేకరించే కల్తీ లేని ఇప్పపువ్వు, కరక్కాయలు మరియు ఇతర తృణధాన్యాలు దళారిల పాలు కాకుండా గ్రూప్ మహిళలు తయారు చేసే సబ్బులు కానీ షాంపూలు కానీ పచ్చళ్ళు ఇతర తినుబండారాలు అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందడానికి పట్టణాలలో ఉన్న గిరి మాల్ లకు దీటుగాభద్రాచలం పట్టణంలో గిరిజన గిరి మాల్ ఏర్పాటుకు చొరవ చూపడం ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పిఓ బి. రాహుల్ మాట్లాడుతూ మన గిరిజన గ్రామాలలో లభించే వనరులతో గిరిజనులకు మహిళలకు జీవనోపాధి కల్పించడానికి కల్తీ లేని సరుకులు నేషనల్ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ప్రస్తుతం ఉన్న గిరి బజార్ ను ప్రజలకు ఆకర్షించేలా పూర్తిస్థాయి హంగులతో తయారు చేసి ప్రతి వస్తువు గిరిమాల్ లో లభించే విధంగా సమకూరుస్తున్నామని, శ్రీరామనవమి పండుగ నాడు గిరి మాల్ ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందించామని, అందుకు అన్ని వర్గాల ప్రజలు గిరి మాల్ సందర్శించి మీకు కావలసిన వస్తువులు కొనుగోలు చేసి గిరిజనుల జీవనోపాధికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణ, డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, హెచ్ఎన్ టిసి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డి ఎం జి సి సమ్మయ్య, పి వి టి జి అధికారి గన్య, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, జేడీఎం హరికృష్ణ, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఈవో జిపి శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, డి ఈ హరీష్, టీఏ శ్రీనివాస్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జీసిసి మేనేజర్ జయరాజ్ ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**- భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**- నీతి అయోగ్ అవార్డుల ద్వారా విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఏజెన్సీలో చదువుతున్న విద్యార్థులు



క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రవాణా సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాల నుండి ప్రతిరోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థినిలకు నీతి అయోగ్ అవార్డు నిధుల నుండి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చొరవ మరియు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థినిలకు సైకిళ్లు మంజూరు చేశారని ఆయన తెలిపారు గురువారం దుమ్ముగూడెం మండలం లోని నరసాపురం గ్రామంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నీతి అయోగ్ అవార్డు నిధుల నుండి 54 మంది బాలికలకు ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే సైకిళ్ళు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో నిరుపేదలైన విద్యార్థినిలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి అత్యుత్తమ ఫలితాలు సాధించడం వలన ఈ పాఠశాలకు చాలా గొప్ప పేరు ఉందని పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం కూడా విద్యార్థినీ విద్యార్థుల చదువు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాటుపడుతున్న



గురువులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీలకు ఆనాటి కలెక్టర్ల చొరవతో దాదాపు 300 సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని, రవాణా సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాల నుండి విద్యార్థినిలు చాలా శ్రమపడి పాఠశాలకు వచ్చి చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించిన తీరును ప్రస్తుత జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గమనించి విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రుల అభిప్రాయాలతో ఒక అద్భుతమైన డాక్యుమెంటరీని తయారు చేయించి నీతి అయోగ్ వెబ్సైట్లో పొందుపరచడంతో "యూజ్ కేస్ ఛాలెంజ్"అనే కార్యక్రమంలో ఈ వీడియో డాక్యుమెంటరీ ప్రదర్శించబడి పలువురి ప్రశంసలతో పాటుగా ఉత్తమ పురస్కారాన్ని పొందిందని, ఈ పురస్కారంతో పాటుగా నీతి అయోగ్ వారు జిల్లా కలెక్టర్ ను అభినందిస్తూ 3 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారని, ఈ డబ్బును ప్రస్తుత జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల చదువుకి ఉపయోగపడాలనే గొప్ప సంకల్పంతో 54 సైకిల్ లను జిల్లా పరిషత్ హై స్కూల్ నర్సాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ పర్ణశాల విద్యార్థినిలకు ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నేను అందించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు విద్యార్థినిలు బాగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు నవనీత్ మండల అభివృద్ధి అధికారి వివేక్ మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- అక్రమ అరెస్టుకు బిఆర్ఎస్ ఖండన**

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :** మాజీ ఎంపీ వి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు బాల్క సుమన్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్లు దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దామెర్ల శ్రీనివాసరావు అన్నారు మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోనున్న ఆ పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణా విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీ.



ఎం ల్ ఏ. బాల్కసుమన్ అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నామని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరపాలని క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యుడు దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తు అతనిపై పెట్టిన అక్రమ కేసును ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిందని ఆయన దు యబట్టారు.

## గురుదేవ్ విద్యార్థి సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

చర్ల,ఫిబ్రవరి 19, ( ప్రభాతవార్త) :

గురుదేవ్ పాఠశాలకు చెందిన విద్యార్థి కొమ్మ ధ్యాన సాయి విశ్వక్ సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాడు హెచ్ జి వి గిరి తెలిపారు.నేడు హైదరాబాద్‌లోని ఎల్ బి స్టేడియంలో నిర్వహించబడే సీఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థిని అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.విద్యార్థి ప్రతిభకు తోడ్పడిన శారీరక విద్య ఉపాధ్యాయులకు మరియు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పోక్సో, అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి

**- కళాశాలలు, పాఠశాలలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి..**

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**




జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల ఆధికారులతో గురువారం ఎస్పీ రోహిత్ రాజు భరోసా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు, విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు. బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం, వైద్య పరీక్షలను వేగవంతం చేయడం, మొత్తం ప్రక్రియను బాలలకు అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోక్సో, అత్యాచార చట్టాలు, శిక్షల అమలు, భవిష్యత్ జీవితంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడం మాత్రమే కాకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి బి.రాజేందర్, డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత, డీఈఓ నాగలక్షి ్మ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్‌లైన్, సఖి, స్వధార్ సెంటర్లు, ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం, ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజీనామా చేయాలి

**- సర్వారం సర్పంచ్ అభ్యర్థి భూక్య రాజేష్ నాయక్**

**సుజాతనగర్/కొత్తగూడెం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



జిల్లాలో ఇప్పటివరకు జిల్లా బాడీని నియమించకుండా, జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయకుండా కార్యకర్తలను పట్టించుకోకపోవడం వలన కార్యకర్తలు తీవ్ర మనోవేదనలో ఉన్నారని సర్వారం సర్పంచ్ అభ్యర్థి భూక్య రాజేష్ నాయక్ అన్నారు. దానికి తోడు మొన్నటి సర్పంచ్ ఎలక్షన్లలో కనీసం అన్ని పంచాయతీలలో అభ్యర్థులను నిలబెట్టకపోవడం. నిలబెట్టిన అభ్యర్థులకు సహకరించకపోవడం పార్టీ తరఫున కొన్ని ప్రచార సామాగ్రి కూడా అందించడంలో విఫలమవడం , తర్వాత అయినా దాని పై రివ్యూ చేయకపోవడం జరిగింది. అదేవిధంగా నిన్న జరిగినటువంటి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో కూడా జిల్లా అధ్యక్షులు ఎవరికి సమాచారం కూడా ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలను నష్టపరిచే విధంగా జెండాలు మోసిన వారిని పక్కకు పెట్టి, కూలీకి వచ్చిన అభ్యర్థులను కనీసం, బిజెపి మెంబర్షిప్ కూడా లేనటువంటి అభ్యర్థులను నిలబెట్టి ఎలక్షన్లకు వెళ్ళి ప్రత్యర్థి పార్టీలకు ఓటు బ్యాంకు చీల్చకుండా వారికి ఇన్ డైరెక్ట్ గా సపోర్ట్ చేయడం ఎంతవరకు సమంజసం. కనీసం అవగాహన లేని వ్యక్తులకు టికెట్లు ఇచ్చి పోటీలో నిలబెట్టి ప్రచారం చేయకపోవడం , ఏ ఒక్క ర్యాలీలు, తీయకపోవడం జరిగింది. అదేవిధంగా కార్పొరేషన్ కి సంబంధించి 55 డివిజన్లో అభ్యర్థులను నిలబెట్టిన అని గర్వంగా చెప్పుకుంటూ స్టేట్ పార్టీ దగ్గర నాయకుల దగ్గర వారి మెప్పు పొందుతూ ఎన్నికలకు వచ్చినటువంటి పార్టీ """" ఫండింగ్"""" కూడా పూర్తిస్థాయిలో ఏ ఒక్క అభ్యర్థికి అందకుండా వేరే పార్టీ వాళ్ళు గెలిచే విధంగా వ్యవస్థను కూడా దుర్వినియోగవరిచారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నాయకులను ఇన్చార్జిలుగా వేసి వారిని కీలుబొమ్మలుగా వాడుకున్నారు. గతంలో జరిగిన పంచాయతీ ఎలక్షన్లలో కానీ, నిన్న జరిగిన మున్సిపాలిటీ కార్పొరేషన్లలో గాని కనీసం ఒక అభ్యర్థులను కూడా గెలిపించుకోలేక తన బలహీనతను స్పష్టంగా చూపించుకున్నటువంటి వ్యక్తి జిల్లా అధ్యక్షులుగా పనికిరారు. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుంది కనీసం డిపాజిట్లు కూడా రానటువంటి పరిస్థితి ఉన్న సందర్భంలో నైతిక బాధ్యత వహిస్తూ ప్రజాక్షేత్రంలో పోరాడే శక్తి లేనందున జిల్లా అధ్యక్షులుగా 100 శాతం ఫెయిల్యూర్ అయినందున జిల్లా అధ్యక్ష పదవి నుంచి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ అభ్యర్థి జర్పుల భీక్కులాల్ పాల్గొన్నారు.

# ఎంపి రఘురాం రెడ్డి ఆదర్శప్రాయుడు

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



ఆదర్శప్రాయుడని, ఉత్తమ పార్లమెంటేరియన్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో ఎంపి రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, బర్త్ డే కేక్ ను కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయితీ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ గా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారన్నారు. ఈ కార్యక్రమంలో 46 డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 33 డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలు నాయక్, మాజీ జడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మదార్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, యర్రంశెట్టి మధు, షేక్ భాషా, అలెక్స్, నరిగే సుజాత, భవాని, అంజయ్య, సత్తిపండు, నారాయణరావు పేట ఉప సర్పంచ్ సంతోష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తూము చౌదరి ఆధ్వర్యంలో ఎంపీ జన్మదినోత్సవ వేడుకలు




**లక్షీ ్మదేవిపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం లక్షీ ్మదేవిపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి మాట్లాడుతూ.. మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి గారని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూనెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, సర్పంచులు తాటి అనిత, అజ్మీరా లైలా, లావుడ్యా పూర్ణ, బోడ సంతు, బండ వెంకటేశ్వర్లు, దరవాత్ దుబలో, దారవత్ గణేష్, యాసారపు నరసింగరావు, వార్సా నరసింహారావు, మాచర్ల శ్రీనివాస్, ఉబ్బని రాజు, పాయం లక్షి ్మనర్సు, కుర్సం రమేష్, వజ్జ.వెంకటేష్, కోరం.నరేష్, ఎట్టి.వెంకన్న, నగేష్, మైలరం.నరేష్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత చరిత్రలో అపూర్వమైన యోధుడు, ధైర్యవంతుడైన వీరుడు, ప్రజాహిత పరిపాలనకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడని తెలిపారు. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన త్యాగాలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, కె. చిన్నికృష్ణ, అడపాల పార్వతి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్, యువ న్యాయవాదులు భారీ సంఖ్యలో హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. సమావేశంలో ప్రసంగించిన వక్తలు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత స్ఫూర్తి, ధైర్యం, న్యాయపరమైన పరిపాలన లక్షణాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

# క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ ఉపవాస లక్ష్యం

**- ముస్లిం తమ సంపాదన నుండి జకాత్ చెల్లించడం అవశ్యకం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం ఇస్లాం మూల స్తంభంలో జకాత్ ముఖ్యమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా. రాష్ట్ర మైనాటి నాయకులు నయీమ్ ఖురేషి స్థానిక ఓల్డ్ డిపో ఏరియాలో సైద్ తాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని నయీమ్ ఖురేషి మాట్లాడుతూ... క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష ్యమని ఇస్లాంలో నమాజు, ఉపవాసం, హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపూర్ణ వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదన నుండి రెండున్నర శాతం జకాత్ చెల్లించడం అవశ్యకమని, దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని ఎవరైతే కడుపునిండా తిని తన పొరుగువారి ఆకలితో అలమటించి పట్టించుకోకుండా ఉంటాడో అతను ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు మనకు ఆదర్శమన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారని అన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాశీ విశ్వానందం, ఇమంది ఉదయ్ కుమార్, ఎండీ షరీఫ్, జహీర్, ఎండీ రంజాన్ ఖాన్ ,లడ్డు, సైద్ తాజుద్దీన్, పాషా, ఇక్బాల్ ఖురేషి, ఎండీ జహీర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ వాహబ్, జమీల్, ఎండీ ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధికై పని చేస్తా..

**- ప్రజా పాలనకు మధిర పట్టణ ప్రజల సంపూర్ణ మద్దతు**

**- మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మధిర ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



మధిర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మోడల్ పట్టణంగా అభివృద్ధి చేసేందుకు సమన్వయంతో పనిచేస్తామని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత తెలిపారు. గురువారం నూతన పాలకవర్గం తొలి సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు తన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించిన ఆమె మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొలి కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మధిర పట్టణాన్ని భవిష్యత్ తరాలకు నివాసయోగ్యంగా అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధిపరిచేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలు తమకు సంపూర్ణ మెజార్టీతో మున్సిపల్ పీఠాన్ని అప్పగించారని అన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా



సమస్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కౌన్సిలర్లు చైర్పర్సన్ వైస్ చైర్మన్ కోనధని కుమార్లను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం తొలి కౌన్సిల్ సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్త ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ తో పాటు కౌన్సిలర్లు మిత్రపక్ష కౌన్సిలర్లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తో పాటు మధిర పట్టణాన్ని ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు జరుగుతున్న కృషిలో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ తమ సూచనలు సలహాలను అందిస్తూ మోడల్ మధిర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న కృషికి మున్సిపల్ పాలకవర్గం తమ వంతు బాధ్యతను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డా .వాసిరెడ్డి రామనాథం,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,నిడమానూరు వంశీకృష్ణ,పారుపల్లి విజయ్ వార్డుల ఇన్చార్జీలు, సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా జాడ లేని కొత్త పెన్షన్లు..

**- రైతు భరోసా పై ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

మధిర ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన ఇచ్చిన హామీల అమలు జరగడం లేదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం మధిర లోని పార్టీ కార్యాలయం బోడెపుడి భవన్ నందు సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సమావేశం శీలం నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ప్రజలు నమ్మి స్థానిక సంస్థల ఎన్నికలలో మంచి విజయాన్ని అందించారన్నారు. కేవలం వంద రోజుల లోపు హామీలు అమలుపస్తామని చేసిన ప్రమాణాలన్నీ ప్రజలు నమ్మి కాంగ్రెస్ను గెలిపించడం జరిగిందని,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా హామీల అమలుజాడ కానరావడం లేదని విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞాపనలు వినతి పత్రాలు నిరసనల ద్వారా పోరాటాల ద్వారా కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల పక్షాన సిపిఎం పార్టీ తెలియజేస్తుందని అన్నారు. మళ్లీ స్థానిక ఎన్నికల్లో అవి వాగ్దానాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఒకసారి ప్రజలను నమ్మించారని కాబట్టి ప్రజల యొక్క నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఫిబ్రవరి 17వ తేదీ నాటికి రైతు భరోసా రైతుల ఎకౌంట్లో పడుతుందని హామీ ఇచ్చారు నేటికీ రైతుల ఎకౌంట్లో రైతు భరోసా జమ కాలేదని



అన్నారు. కొత్త పెన్షన్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న పెన్షన్ దారులు పెంచిన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న పెన్షన్ దారులు కొరకు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అర్హులందరికీ ఇల్లు పెన్షన్లు వాగ్దానాలను అమలపరచడంలో విఫలమైనప్పటికీ త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో ఇందిరమ్మ ఇళ్లకు పెన్షన్ల పెంపుకు రైతు భరోసా కు నిధులు పెంపుకు మరియు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయాలని వ్యవసాయ కార్మికులు రైతులు పేద ప్రజలకు న్యాయం జరగాలని ఆ విధంగా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఆదరించిన ప్రజలకు పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు బండి పద్మ జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు చింతలచెరువు కోటేశ్వరరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు బట్టు పురుషోత్తం డివిజన్ నాయకులు కిలారి సురేష్ రాచబంటి రాము పాపినేని రామనరసయ్య మద్దాల ప్రభాకర్ టీఎస్ కళ్యాణ్ జొన్నలగడ్డ సునీత బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు




## గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**- దోమల నివారణకు ఫాగింగ్ చేపిస్తున్న సర్పంచ్ మంద కరణ**

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ సర్పంచి మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ఫాగింగ్



చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మంద కరుణ, మాట్లాడుతూ. స్థానిక గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాల శుభ్రంగా ఉంచుకోవాలని ఇటీవల దోమలు వృద్ధి చెందకుండా గ్రామంలో వీధి వీధిన ఫాగింగ్ . చేయించడం జరుగుతుందని గ్రామంలో దోమల బెడద లేకుండా చేయాలని గ్రామ ప్రజలు ఇబ్బందులు. పడకూడదని దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టేమని ప్రజలు వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చర్యలను చేపట్టమన్నారు. ఇందులో భాగంగా గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం జరిగిందని దోమల నివారణ కోసం గ్రామంలోని అన్ని వీధుల్లో, కాలనీలో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా దోమల మందును ఫాగింగ్. చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే మురళి, తమ్మారపు లక్ష్మణ్, కళ్యాణపు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయితీ గుమస్తా హెచ్చు బాసు, ఏసుపోగు ప్రకాశం, దేగల లాజర్, మంద వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం

**మణుగూరు, ప్రభాత వార్త, ఫిబ్రవరి 19:** జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి



డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ గురువారం నిర్వహించే ఖిశ్రమదానం పరిశుభ్రతపచ్చదనం సమష్టి భోజనంఖి కార్యక్రమంలో భాగంగా గురువారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిబ్బంది అందరితో కలిసి ఆయన ఖిసమిష్టి భోజనంఖి చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అన్నదాతలు దృష్టి సారించాలి

**- లక్ష్మీ రెడ్డి సాగు చేసిన ఆర్గానిక్ మిర్చి తోటను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:

అన్నదాతలు కృత్రిమ సాగువైపు కాకుండా సేంద్రీయ (ఆర్గానిక్) వ్యవసాయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్షీ  ్మపురం గ్రామంలో రైతు యారం లక్ష్మిరెడ్డి సేంద్రీయ ఎరువులతో సాగుచేసిన మిర్చి తోటను పరిశీలించారు. అనంతరం రైతు లక్షి  ్మ రెడ్డి ని సేంద్రీయంగా సాగుచేసిన మిర్చికి ఏం వాడారు... దిగుబడి ఎంత వస్తుంది... ఖర్చు ఏ మేరకు అవుతుందనే దానిపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. రసాయన ఎరువులు వాడి రైతులు వ్యవసాయం చేస్తున్నారని ఈ పద్ధతికి స్వస్తి చెప్పి సేంద్రీయ సాగుపై దృష్టి సారిస్తే పెట్టుబడి కొంతమేరకు ఎక్కువగా ఉన్నప్పటికీ అధిక లాభాలు సాధిస్తారన్నారు. కాలానికి అనుగుణంగా అన్నదాతలు ఏ కాలంలో ఏ పంట వేస్తే లాభం ఉంటుందో గ్రహించాలన్నారు. నేటి ఆధునిక యుగంలో రైతులు రసాయనాలతో కూడిన పంటలు సాగుచేయడం వల్ల సరైన దిగుబడులు రాక నష్టాలను చవిచూస్తున్నారన్నారు. అన్నదాతలు నూతన పద్ధతులతో సేంద్రీయ వ్యవసాయం చేపట్టాలని, ఒక పంటే కాకుండా కూరగాయలు, పామాయిల్, తేనెటీగలు, చేపలపెంపకం వంటి వాటిపై దృష్టి సారిస్తే అధిక లాభాలు ఉంటాయని గుర్తుచేశారు. సేంద్రీయ వ్యవసాయంతో మిర్చి సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధిస్తుండటం అభినందనీయమన్నారు. మేడేపల్లి ఉదయ్ కుమార్, పోతిరెడ్డి వెంకట్రామిరెడ్డిలు కూడా సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారని, సేంద్రీయ వరిధాన్యం పండిస్తున్నారన్నారు. మండలంలోని రైతులకు సేంద్రీయ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలని వీరికి సూచించారు. సేంద్రీయ సాగుచేపట్టే రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నేటి ఆధునిక పద్ధతులతో



మండలంలో రైతులు సేంద్రీయ వ్యవసాయంపైనే దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆరబోసిన మిర్చిని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రైతు యారం లక్ష్మిరెడ్డి దంపతులతో పాటు రైతులు ఉదయ్ కుమార్, వెంకట్రామిరెడ్డిలను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. అంతకుముందు కలెక్టర్ ను లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి సార్వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఏడీఏ తాతారావు,బాదం రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ

**- మాదకద్రవ్యాల అరికట్టుకు కట్టుదిట్ట చర్యలు**

**- జిల్లా స్థాయి రహదారుల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూటర్న్ వద్ద ఐదు ప్రమాదాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రీ ఇంక్లైన్, అశ్వరావుపేట, నారావారిగూడెం, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం, సుజాతనగర్, చుంచుపల్లి, అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ, వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్, సైన్ బోర్డులు, సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్, రవాణా మరియు వైద్యశాఖల సమన్వయంతో సేకరించి నేషనల్ హైవే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట, అల్లపల్లి, అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు



తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్ స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి డిఅడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డిఅడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని, తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డిఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, ఎక్సైజ్ సూపరిడెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు రెండు పోలీస్ జాగిలాలు...

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



ఎనిమిది నెలల పాటు ఐఐటీఏ, మొయినాబాద్ లో బేసిక్ ట్రెనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగిలాలు షైనీ, లైకా లను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ప్రేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఈ రెండు జాగిలాలు జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమన్నారు. పోలీస్ జాగిలం షైనీ కు హ్యాండ్లర్ గా వ్యవహారిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ లాల్ సింగ్, లైకా కు హ్యాండ్లర్ గా



వ్యవహారిస్తున్న కే. ముత్తయ్య, ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బందికి ఈ సందర్బంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 12 పోలీస్ జాగిలాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాగిలాల సంరక్షణ, వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి రూ. 10 లక్షలు...

**- జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం**

**- కృతజ్ఞతలు తెలిపిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత



పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కిన్నెరసాని పంచాయతీ గ్రామ సభలో కీలక నిర్ణయాలు

**- డ్వాక్రా మహిళలకు వీఓ భవన స్థలం కేటాయింపుపై చర్చ**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి, ప్రభాతవార్త:**



కిన్నెరసాని గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో డ్వాక్రా మహిళా సంఘాలకు వీఓ (విలేజ్ ఆర్గనైజషన్) భవన నిర్మాణం కోసం స్థలం కేటాయింపు, కాట రుసుము నిర్ణయం, పంచాయతీ ఆదాయం పెంపు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సర్పంచ్ వజ్జ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ, గ్రామంలో మహిళా సంఘాలు సమర్థవంతంగా పనిచేయడానికి వీఓ భవనం అవసరమని, దీని నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి త్వరలోనే అధికారిక తీర్మానం చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. కాట రుసుము నిర్ణయంపై చర్చించిన సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. డ్వాక్రా మహిళలపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా సముచిత రుసుము విధించాలని, వారి స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని గ్రామ పెద్దలు సూచించారు. గ్రామ పంచాయతీ ఆదాయం పెంచే మార్గాలపై కూడా ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. పన్నుల సక్రమ వసూలు, పంచాయతీ పరిధిలోని ఖాళీ స్థలాల సమర్థవంతమైన వినియోగం, కొత్త మార్కెట్ షెడ్ల నిర్మాణం, ఇతర స్థానిక వనరుల ద్వారా ఆదాయం పెంచే అంశాలపై సభ్యులు తమ సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వజ్జ ఇంద్రజ, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా సభలో తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించిన బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగిస్తూ సభ ముగిసింది.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:**



పాల్వంచలోని ప్రముఖ శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు ఈ సువర్ణ పుష్పార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర పూజలు నిర్వహించారు. సువర్ణ పుష్పార్చన అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బాలినేని నాగేశ్వరావు, సభ్యులు చీకటి కార్తీక్, రామిరెడ్డి, చెవుగాని పాపారావు, భూక్యా గిరిప్రసాద్, భక్తులు, దేవస్థాన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థానంలో ప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఈ సారి సువర్ణ పుష్పార్చనతో భక్తులు పులకితులయ్యారని నిర్వాహకులు తెలిపారు.

# హై రిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించడం మాత, నవజాత శిశువుల మరణాలను తగ్గించడం లక్ష్యం

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి.రామారావు




**ఖమ్మం వైద్య విభాగం,ఫిబ్రవరి19(ప్రభాతవార్త):**
హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించి మాత, నవజాత శిశువుల మరణాలను తగ్గించడం లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషద్ మీటింగ్ హాల్ లో జిల్లాలోని అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవఖానాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఎ.ఎన్.ఏం. లకు ఖీఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ అండ్ మేనేజ్‌మెంట్ఖీఅనే అంశం మీద మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ... మన ఆరోగ్యశాఖలో సమగ్రమైన, సాంకేతికత ఆధారిత కార్యక్రమం. ప్రసూతి సమయంలో మాతా, నవజాత శిశు మరణాలను తగ్గించడానికి, హై రిస్క్ ముందస్తు గుర్తింపు, ట్రాకింగ్, అధికరిస్క్ కేసులను సకాలంలో సూచించడం కోసం డిజిటల్ సాధనాలను ఉపయోగించి 6 ప్రధాన ప్రోటోకాల్‌లపై ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ తీసుకోవాలని అన్నారు.ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నాణ్యమైన ఎ.ఎన్.సి. చెకప్ లు , రక్తహీనత, రక్తపోటు, జ్వరం, ప్రసవానంతర రక్తస్రావం మరియు శ్వాస ఆడకపోవడం మొదలైన విషయాలను డిజిటల్ ట్రాకింగ్, సపోర్ట్, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, వాట్సాప్ ఆధారిత సపోర్ట్ మరియు రియల్‌టైమ్ రిస్క్ అసెస్‌మెంట్, ట్రాకింగ్ కోసం డిజిటల్, కలర్‌కోడెడ్ ప్రోటోకాల్‌ల ఉపయోగం గురించి క్షుణ్ణంగా లక్ష్య గుర్తింపు, అధిక ప్రమాదకర కేసుల క్రమబద్ధమైన గుర్తింపు, గర్భధారణ ప్రేరిత రక్తపోటు, మధుమేహం, పోషకాహార లోపం యొక్క క్రమం తప్పకుండా పర్యవేక్షణ.సంరక్షణ కొనసాగింపు, నిపుణులచే తివిది తనిఖీలు, కమ్యూనిటీ స్థాయి నుండి ఉన్నత సౌకర్యాల వరకు ఫాలోఅప్ మరియు రిఫెరల్ సేవలను నిర్ధారించడం జరుగుతుందని, సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం, సత్వర సిఫార్సులను నిర్ధారించడం ద్వారా మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించడం ఏపి కార్యక్రమం లక్ష్యం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. మెడికల్ ట్రైనింగ్ ఆఫీసర్లు డా. కె. విద్యాసాగర్, డా. శివప్రసాద్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఎ.ఎన్.ఎం.లకు శిక్షణ ఇచ్చారు.




# పాలియేటివ్ కేర్ యూనిట్‌ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.



**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 19(ప్రభాతవార్త):**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రామారావు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని ప్యాలియేటివ్ కేర్ కేంద్రం, ఫిజియోథెరపీ కేంద్రం, అసంక్రమిత వ్యాధుల విభాగం మరియు క్షయవ్యాధి వార్డును సందర్శించారు. ఆయా విభాగాలలో అందుతున్న వైద్య సేవలు, రోగుల సంరక్షణ మరియు నిర్వహణ రికార్డులను పరిశీలించారు.ప్యాలియేటివ్ కేర్ కేంద్రంలో దీర్ఘకాలిక రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ కేంద్రంలో పరికరాలను సమర్ధవంతంగా వినియోగించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అసంక్రమిత క వ్యాధుల విభాగంలో మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, క్షయవ్యాధి వార్డులో రోగులకు సమయానికి మందులు అందిస్తూ చికిత్సను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్పుకు మల్లెమడుగు విద్యార్థులు ఎంపిక

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):**



ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సి ఏం కప్ ఫుట్బాల్ మ్యాచ్ ఎన్నికైయ్యారని కళాశాల పి డి బియ్యని కృష్ణయ్య తెలిపారు.ఇటీవల సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో జరిగిన సిఎం కప్ జిల్లాస్థాయి ఫుట్బాల్ క్రీడలో బాలికల, బాలుర విభాగం నుండి జిల్లా స్థాయిలో గోల్డ్ మోడల్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కె.అనిత, ఏ.వెన్నెల, ఎం.జానీ లు రాష్ట్రస్థాయి సీఎం కప్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైనారని తెలిపారు.శుక్రవారం నుండి ఆదివారం వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఖమ్మం జిల్లా టీం నుండి పాల్గొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి, 59, 60 డివిజన్ కార్పొరేటర్స్ లలితా రాణి, నిరంజన్ కుమార్, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# ప్రియదర్శిని - టీఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**
మహిళా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ అందించడమే లక్ష్యంగా టిఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ , ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు యూత్ స్కిల్లింగ్ ఎంప్లాయిబిలిటీ కార్యక్రమాల ద్వారా శిక్షణ అందించనున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ..యువతకు ముఖ్యంగా మహిళా విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలు అందించడం మా కళాశాల యొక్క ప్రధాన లక్ష్యం. ఈ దిశగా టిఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ తో కళాశాల అవగాహన ఒప్పందం కుదరడం ఎంతో ఆనందదాయకమని, ఈ ఒప్పందం ద్వారా విద్యార్థినులు పరిశ్రమలకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శనం పొందడం ద్వారా భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం అకడమిక్ పరిజ్ఞానం మాత్రమే కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఎంతో అవసరమని, మహిళా విద్యార్థినుల సమగ్ర అభివృద్ధే మా కళాశాల యొక్క ముఖ్య లక్ష్యమనిఅన్నారు.టీఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు లావణ్య సీనియర్ ప్రోగ్రాం స్పెషలిస్ట్ దివ్య ప్రోగ్రాం స్పెషలిస్ట్ మాట్లాడుతూ..తమ సంస్థ దేశవ్యాప్తంగా యువతకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సన్మానం

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**



సీఎం కప్ క్రీడల పోటీల్లో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సురవరపు వినయ్ సాయి తరుణ్ అనే విద్యార్థికి కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి పలువురు అధ్యాపకులు గురువారం శాలువాతో సన్మానించారు కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల్లో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాస్థాయిలో ఈనెల 14న జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చినందుకు అభినందించారు అలాగే విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో కూడా రాణించాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బకాయిలు రాక విశ్రాంత ఏఆర్ఎస్ఐ మృతి

## - విశ్రాంత ఉద్యోగ సంఘం 25వేలు ఆర్థిక సహాయం



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి19(ప్రభాతవార్త) :**
ఖమ్మం పోలీస్ సాయుధ దళంలో 35 సంవత్సరాలుగా పనిచేసి ఏ ఆర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి 2025లో రిటైర్ అయిన కే. మైసయ్య నేటి వరకు రిటైర్మెంట్ బకాయిలు రాక మానసికంగా కుంగిపోతు అనారోగ్యం తో బుధవారం మరణించారని సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ మూర్తి అన్నారు.ముగ్గురు కొడుకులలో ఇద్దరికి ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో అనారోగ్యం కూడా తోడై భార్యాభర్తలు ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స పొందుటకు ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల అరకొర చికిత్స చేయించుకుంటూ బుధవారం మైసయ్య హాస్పటల్ బిల్లులు కట్టలేని పరిస్థితుల్లో రాత్రి హాస్పటల్లో మరణించారన్నారు .ఈ విషయం తెలిసి విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు హాస్పిటల్ కి చేరుకొని బిల్లులు కొద్ది మొత్తంలో చెల్లింపజేసి భౌతికకాయాన్ని ఆయన ఇంటికి తరలించి ఘనంగా నివాళులర్పించి ఆ కుటుంబానికి రూ. 25 వేలు సంఘం పరస్పర సహకార నిధి నుండి గౌరవ అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ మాజీ ఎమ్మెల్యే వైరా ద్వారా అందించి, ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యము కలిగించినారు. రిటైర్మెంట్ బకాయిలను త్వరగా ఇప్పించుటకు కార్యాచరణను రూపొందిస్తామని ఈ సందర్భంగా ఆ కుటుంబానికి హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు కర్నాటి సోమయ్య, బత్తుల నాగేశ్వరరావు, ఖాసీం, వెంకటేశ్వర్లు, దస్తగిరి ఇంకా అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రభుత్వము విశ్రాంత ఉద్యోగుల ఎడల నిర్దయగా ప్రవర్తించటం తగదని తమ నిరసన తెలిపినారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 19:**
మండల పరిధిలోని జానంపేట గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతిశివాజీ చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతరనికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ ఉమామహేశ్వరి, ఉపసర్పంచ్ రాజేష్, ధర్మరాజుల శంకర్, రామచంద్ర రాజు, పత్తిపాటి నాగేశ్వరరావు, పేరం వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) ద్వారా 15 మంది లబ్ధిదారులకు సుమారు 6 లక్షల 75 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**



మండలంలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ లో ఆవుల వెంకన్న ధనలక్ష్మి ్మ దంపతుల కుమారుడు సంజయ్ కుమార్ నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, ఆవుల రవి, టి. మధు సూధన్ రెడ్డి, బచ్చు వెంకటరమణ, కుంజా భాస్కర్, దేవరపు శ్రీను, కొమరం శ్రీను, జెట్టి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో అంబులెన్స్ సేవలు


**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**
అశ్వాపురం గ్రామంలో నల్లగట్ల వీరయ్య గారి మెమోరియల్ ఉచిత అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించుటకు గురువారం మణుగూరుజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ అధ్యక్షులు నల్లగట్ల సత్యప్రకాశ్ వారి తండ్రి వీరయ్య జ్ఞాపకార్థముగా ఉచిత అంబులెన్స్ ను పేదల కొరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపురం మరియు మణుగూరు మండలంలోని అత్యవసర సమయంలో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఉచిత అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు నల్లగట్ల సత్యప్రకాశ్ కోరారు.



## నాణ్యతతో వంతెన నిర్మాణం వేగంగా పూర్తి కావాలి

**- రామానుజవరం- కొత్త మల్లేపల్లి వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**



మణుగూరు మండలంలోని రామానుజవరం నుండి కొత్త మల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో పీ తరువాయి వాగు పై సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న వంతెన పనులను గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షి ంచి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని స్పష్ట చెప్పారు. ఈ వంతెన నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, బలంగా, దీర్ఘకాలం నిలిచేలా ఉండాలని సూచించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వంతెన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే రేగా సుడిగాలి పర్యటన


**- ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉంటా**

**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**



పినపాక మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అశ్వాపురం మండలంలో గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. కళ్యాణపురం, అశ్వాపురం, మొండికుంట, మల్లెలమడుగు, సీతారాంపురం, గొల్లగూడెం, ఆనందపురం, వెంకటాపురం, ఎలకల గూడెం గ్రామపంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు, పుష్పాలంకరణ వేడుకల్లో, పరామర్శలలో, మర్యాదపూర్వక



తేనేటి విందులలో పాల్గొన్నారు. ఇటీవల కుటుంబ సభ్యులు మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కోల్పోవద్దని సూచించారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, భూక్య చందులాల్, చుంచు రామ్మూర్తి, బి ఆర్ ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బొక్కా శ్రీకాంత్ రెడ్డి, సర్పంచులు లకావత్ రామారావు, కొండ్రు సోమయ్య, తాటి వెంకటలక్ష్మి ్మ, కల్లేటి, ఉప సర్పంచులు చల్లా రాజేష్, బొల్లినేని గణేష్, గాడిద మహేష్, చలమల్ల శివారెడ్డి, పాటి మన్మధ రెడ్డి, దేరంగుల వెంకన్న, బొర్రా శ్రీను, పరిషిక సూరిబాబు కల్లేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వేతనాలు చెల్లించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలనని , సీఎం పిఎఫ్ వివరాలు అందజేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏరియా డిజిఎం (సివిల్) గరిమెళ్ళ శివ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాష, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు కే వెంకట నారాయణ, కే వీరాజు, ఏం భావ్ సింగ్, కే గురుమూర్తి, వెంకటనారాయణ కే నాగేశ్వరరావు, ఎం సాంబ, గుర్రాల శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, ఎన్ రాజేష్, జి వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, సాయి, ఎస్. కె రజబ్ అలీ, టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్టుకు రేగా పరామర్శ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**
హృదయ సంబంధిత శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరామర్శించారు. మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తూము సత్యనారాయణ ఇటీవల హైదరాబాద్ లో హృదయ సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో వారిని గురువారం పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రిమల్లారెడ్డి, పాటి మన్మధ రెడ్డి, మొండి కుంట ఉప సర్పంచ్ శివారెడ్డి, రైతు విభాగం నాయకులు శ్యామల పుల్లారెడ్డి, యంగలి భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాల్యమిత్రుడి పాడె మోసిన ఎమ్మెల్యే కనకయ్య

**- కన్నీటి పర్యంతమైన ఇల్లందు శాసనసభ్యుడు**

**రాజకీయాలకు అతీతంగా స్నేహబంధం**



**ఇల్లందు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

రాజకీయ పదవులు, హోదాల కంటే స్నేహమే మిన్న అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చాటిచెప్పారు. తన చిరకాల మిత్రుడు, ఆప్తబంధువు అయిన గుడివాడ నాగేశ్వరరావు అకాల మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిత్రుని అంతిమయాత్రలో సామాన్యుడిలా పాల్గొన్న ఎమ్మెల్యే, స్వయంగా పాడె మోసి తన స్నేహానికి నివాళులర్పించారు.కలచివేసిన మిత్రుని మరణంజగదంబ సెంటర్‌లోని ప్రసిద్ధ ఖిషాలిమార్ హెయిర్ సెలూన్‌ఖి యజమాని గుడివాడ నాగేశ్వరరావు గురువారం సాయంత్రం ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో గుండెపోటుతో కన్నుమూశారు. ఈ వార్త తెలియగానే ఎమ్మెల్యే కనకయ్య తన కార్యక్రమాలను రద్దు చేసుకుని హుటాహుటిన ఇల్లందు చేరుకున్నారు. మిత్రుని పార్థివ దేహాన్ని చూసి భావోద్వేగానికి లోనైన ఆయన, కన్నీటి పర్యంతమయ్యారు.40 ఏళ్ల అనుబంధం.. ఖిషాలిమార్‌ఖి ఒక అడ్డాఈ సందర్భంగా ఎమ్మెల్యే తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. "నా 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో జగదంబ సెంటర్‌లోని షాలిమార్ షాప్ ఒక ముఖ్యమైన అడ్డా. ఎక్కడికి వెళ్లి వచ్చినా అక్కడ కాసేపు కూర్చుంటేనే నాకు ఉపశమనం లభించేది. నాగేశ్వరరావు కేవలం మిత్రుడు మాత్రమే కాదు, నా శ్రేయోభిలాషి. ఈరోజు ఒక మంచి మిత్రుడిని కోల్పోవడం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు."అనంతరం జరిగిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే కనకయ్య పాడె మోసి, శ్మశాన వాటిక వరకు నడిచి వెళ్లారు. ఒక ఎమ్మెల్యే హోదాలో ఉండి కూడా సామాన్య పౌరుని అంతిమయాత్రలో చురుగ్గా పాల్గొని పాడె మోయడం స్థానికులను కదిలించింది. స్నేహానికి ఆయన ఇచ్చిన విలువ పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ఇల్లందులో ఘనంగా శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు....

**ఇల్లందు అర్బన్ , ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**



గురువారం మరాఠా యోధుడు,హిందూ సామ్రాజ్య స్థాపకుడు,హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవం స్థానిక శివాజీ మహారాజ్ చౌక్ లో శివాజీ యూత్ నాయకుడు రేవల్ల సందీప్ ఆధ్వర్యంలో జరిగాయి,కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు మామిడి జయప్రకాష్ మాట్లాడుతూ శివాజీ చరిత్ర,పోరాట పటిమ,వారి ఔన్నత్యం,వారి పాలన గురించి తెలియజేశారు.జిల్లా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ మాట్లాడుతూ శివాజీ స్ఫూర్తితో నేటి యువతరం మత్తు పదార్థాలకు,మొబైల్ ఫోన్ లకు బానిసలు కాకుండా తల్లితండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి వృత్తి,ఉద్యోగ రంగాల్లో దేశభక్తితో పనిచేసి దేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాహితీ కళాశాల విద్యార్థులు,కన్వీనర్ గోపి కృష్ణ, విహెచ్ పి నాయకులు డీకే శ్రీనివాస్,వేముల రాజేశ్వర్ రావు,కీర్తి ప్రసాద్,జిల్లా నాయకులు పూణ్యా నాయక్ ,చుక్కా వెంకటేశ్వర్లు,రవి రాథోడ్ ,రాహుల్ నేత, రజత్ కోరి,రమేష్ నాయక్,ప్రశాంత్,చౌక్ లోని వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో విజిలెన్స్ విచారణ..

**టేకులపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



కోయగూడెం ఓసి లో వే బ్రిడ్జిలో తలెత్తిన సాంకేతిక లోపం వలన అధికంగా బొగ్గు రవాణా , పేలుడు పదార్థాల దిగుమతుల్లో కూడా తేడాలు రావడంపై మూడు రోజులుగా పత్రికల్లో కథనాలు వస్తున్న నేపథ్యంలో గురువారం కోయగూడెం ఓసి లో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. వే బ్రిడ్జిని తనిఖీ చేశారు. వే బ్రిడ్జ్ లో సాంకేతిక సమస్య ఉన్నట్లు గా గుర్తించినట్లు సమాచారం. ప్రతిరోజు పర్యవేక్షించాల్సిన లోర్ సెల్స్ సెన్సార్లను అక్కడ విధులు వర్తించే సిబ్బంది పర్యవేక్షి ంచలేదన్నట్లుగా తెలుస్తుంది. కాగా విజిలెన్స్ విచారణను అధికారులు గోప్యంగా ఉంచడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**టేకులపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతుకు వరి మొక్కజొన్న ఇతర పంటలో సమగ్ర సస్యరక్షణ ఆధునిక వ్యవసాయ మానవ వనరుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మండలంలోని సుమారు 100 మంది రైతులకు పైన ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు వ్యవసాయ యాంత్రికరణ ఆధునిక పద్ధతులలో చీడపీడ పురుగులకు మందులు స్ప్రే చేయడంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఏవో అన్నపూర్ణ ఏఈవోలు శ్రావణి రమేష్ విశాల ఆత్మ కమిటీ చైర్మన్ మంగిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులను వదిలి అమాయకులపై చర్యలా...

**టేకులపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

కోయగూడెం ఓసి వే బ్రిడ్జ్ లో జరుగుతున్న అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా అమాయకులను బలి చేసేందుకు కే ఓ సి అధికారులు కుయుక్తులకు తెరలేపారు. దిగుమతి లో కూడా తూకంలో తేడా వస్తుందని మీడియా ప్రతినిధులు ఏరియా జీఎం దృష్టి కి తీసుకువెళ్లారు. కే ఓసి లో బ్లాస్టింగ్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కమలేష్ ను వివరణ తీసుకోమంటూ ఇల్లెందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య సూచించారు. జీఎం సూచన మేరకు మీడియా ప్రతినిధులు బ్లాస్టింగ్ ఇన్చార్జి అయిన కమలేష్ ను వివరణ కోరారు. కొంతకాలం కిందట తేడా రావడంతో మాన్యువల్ కాటా పెట్టించడం జరిగిందని మాత్రమే అతను తెలిపారు. కాగా అసలు వే బ్రిడ్జి పర్యవేక్షణ బాధ్యులపై చర్యలకు ఉపక్రమించకుండా ఏమాత్రం సంబంధంలేని బ్లాస్టింగ్ ఇన్చార్జిని బలి చేసేందుకు కేఓసి ఉన్నతాధికారులు కూయుక్తులకు తెర లేపారు. బ్లాస్టింగ్ ఇన్చార్జిని బాధ్యుడు నీ చేస్తూ అతనికి మెమొలు జారీ చేయడంపై కేఓసి అధికారుల తీరు పట్ల విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## ఐసిఐఎల్ ఆధ్వర్యంలో పురుగుమందుల వాడకంపై అవగాహన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**




మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ ( ఐసీఐఎల్ ) కంపెనీ ఆధ్వర్యంలో ఉత్పత్తి నిర్వహణ దినోత్సవం సందర్భంగా పంటలపై పురుగుమందుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ మిర్యాల నరేష్ మాట్లాడుతూ పంటలకు ఆశించిన చీడపీడలకు అవసరమైన పురుగుమందులను పూర్తి అవగాహనతో ఆధీకృత డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని తెలిపారు. పిచికారి చేసే ముందు మందు డబ్బాల్లోని కరపత్రాలను చదివి సూచనలు పాటించాలని కోరారు. పురుగు మందులను ఆహార పదార్థాలు, పశుగ్రాసాల వద్ద నిల్వ ఉంచరాదని, ఖాళీ డబ్బాలను చెరువులు, కుంటల్లో వేయవద్దని సూచించారు. పురుగు మందుల పిచికారీ సమయంలో కూడా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్నాథం, కంపెనీ సిబ్బంది గోపాల్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ములకలపల్లి సాయిబాబా మందిరంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు

**ములకలపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో గురువారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు షిరిడి సాయిబాబాను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సాయిబాబా ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, బాబా దయతో అందరికీ మేలు జరగాలని ఆయన ప్రార్థించారు.

## సురేష్ బాబు కు ఆత్మీయ సత్కారం పట్ల హర్షం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



భద్రాద్రి కళా భారతి 24 వ అంతరాష్ట్ర నాటికల పోటీలలో భాగం గా ఈ అదివారం జరగనున్న ముగింపు కార్యక్రమం లో భద్రాచలం పట్టణానాకి చెందిన ఉపాధ్యాయుడు ,స్వర్ణనంది అవార్డ్ గ్రహీత సురేష్ బాబు ,తోటమళ్ల ఆత్మీయ సత్కారానికి ఎంపికవడం పట్ల నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి ,దుర్గా అశోక్ ట్రెజరర్ సిద్ధూ , పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనకొండ శ్రీనివాసరావు ,కె .వి .రమణ మండల అధ్యక్షులు బి .కృష్ణ లు ఒక ప్రకటన హర్షం వ్యక్తం చేశారు .ప్రముఖ సినీనటులు గౌతం రాజు ,సినీ నటి బిగ్ బాస్ రన్నర్ అప్ తనూజ లతో పాటు సురేష్ బాబు సొంత గడ్డ పై సన్మానం అందుకోబోవడం ఆనందం గా ఉందని పేర్కొన్నారు .

## ఈనెల 22న అధికారికంగా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి

**- తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**



మండల పరిధిలోని పడమటి నర్సాపురంలో ఈనెల 22వ తేదీన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తూమాటి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఘనంగా నిర్వహించనున్న బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా కోరారు.

# 84 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం పేటలో పర్యటించి మున్సిపల్‌చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌లతో కలిసి 84 మందిలబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డులో రూ.66 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 84 మంది అర్హులైనలబ్ధిదారులకు చెక్కులను అందజేసిన అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా మారాయని అన్నారు.

ఆడపిల్లల వివాహ సమయంలో ఎదురయ్యే



ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునిప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి కుటుంబం ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. చైర్మన్ జూపల్లి శశికళ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికిన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ జూపల్లిరమేష్ మాట్లాడుతూ అశ్వారావుపేటలో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి,

స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సహాయం తమ కుటుంబాలకుఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం రింగ్ రోడ్డు వద్ద రూ.66



లక్షలనిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి మౌలిక వసతుల విస్తరణ అత్యంత ముఖ్యమని అన్నారు. రింగ్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాతవర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్య తగ్గుతుందని, రాకపోకలు సులభతర అవుతాయని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా సోదరులు నాగుపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. సంత్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయి అన్నారు. బంజారా సమాజాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారి ఆర్థిక పురోగతికి అవసరమైన సహకారం అందించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ,బంజారా కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో ఎంపి జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో గురువారం ఖమ్మం పార్లమెంట్‌సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మౌలిక సదుపాయాల మెరుగుదల ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పార్లమెంట్‌లో బలంగా స్వరం వినిపిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంచి నాయకుడిగా రఘురాం రెడ్డి ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## అశ్వారావుపేట విద్యార్థికి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కు చెందినప్రత్యేక అవసరాల విద్యార్థి కె నాగరంజిత్ రాష్ట్రస్థాయిలో నిర్వహించినఆటల పోటీలలో 50 మీటర్ల రన్నింగ్ పోటీలో ప్రథమ బహుమతిని సాధించాడు.హైదరాబాద్ దోమల్ గూడలో నిర్వహించిన పోటీలలో రంజిత్ తన సత్తా చాటాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత రంజిత్ ను ప్రత్యేకంగా అభినందించారు. రంజిత్ అన్నిటిలోను ముందుండేందుకు కృషి చేస్తున్నాడని వైకల్యం దేనికీ అడ్డురాదని నిరూపిస్తున్నాడని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో బహుమతి పొంది ఆదర్శంగా నిలిచాడని అన్నరు. రంజిత్ కు ప్రథమస్థానం లభించడం పట్ల మండల విద్యాధికారి పి ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు రాంమోహన్, ఇతర ఉపాధ్యాయులు, ఐ.ఇ.ఆర్.పిలు పాల్గొన్నారు.

## మల్లేశ్వరస్వామి జాతర ఉత్సవంలో పాల్గొన్న మెచ్చా



అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లేశ్వరస్వామి వారి జాతర మహోత్సవంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. గురువారం వేడుకల్లో పాల్గొన్న మెచ్చా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించితీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెచ్చాని ఆలయ కమిటీ శాలువాతో సత్కరించారు. అనంతరం నందిపాడులో గొంది మంగరాజు అలివేణి దంపతుల కుమార్తె రోహితశ్రీ పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆరఎస్ పార్టీ మండల అధ్యక్షులు జజ్జూరి వెంకన్నబాబు, తాండ్ర యుగంధర్, చెన్నారావు, మిండ శ్రీనివాస్‌రావు, బాబురావు, కూరపాటి నరేష్, పుల్లారావు, సత్యనారాయణ, యాసం శ్రీనివాస్ రావు, మడకం శ్రీకళ, మోటూరి చిలకరావు, కాటూరి రాంబాబు, తాటి వెంకప్ప, సిద్ధుల ప్రవీణ్, నాగ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్రగాయాలు

వైరా రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవా



గొల్లనపాడు గ్రామానికి చెందిన మడిపల్లి శ్రీను అనే గీత కార్మికుడు ప్రతిరోజు మాదిరి గానే తన కుటుంబ పోషణ కోసం తాడిచెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయనకు రెండు కాళ్లు విరిగిపోవడంతో అత్యవసరంగా ఖమ్మంలోని జగృత్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. రోజువారీ కూలి పనితోనే కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీను కుటుంబానికి కల్లుగీత వృత్తి ఒక్కటే జీవనాధారం. ఇప్పటికే పేదరికంతో సతమతమవుతున్న ఈ కుటుంబానికి ఇప్పుడు ఈ ప్రమాదం పెద్ద దెబ్బగా మారింది. రెండు కాళ్లు విరగడంతో ఆయనకు దీర్ఘకాల చికిత్స అవసర మయ్యే పరిస్థితి నెలకొంది. కుటుంబ సభ్యులు ఆర్థికంగా పూర్తిగా కుంగిపోయి, దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని గౌడ పెద్దలు, సామాజిక సేవకులు, ముందుకు వచ్చి ఈ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలని తోటి ఈ గౌడ కుటుంబ సభ్యుడి కి గౌడ పెద్దలను . మనసున్న ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే ఒక నిరు పేద కుటుంబానికి ఆత్మస్థైర్యం లభిస్తుంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

:భారతీయ హైందవ సామ్రాజ్య స్థాపకుడు, చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను దమ్మపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామం పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ జయహో అంటూ యువత నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పల్లపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. నేటి యువత శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు, ముత్యాలరావు, తంబళ్ల రవి, డాక్టర్ పృధ్వి, మల్లికార్జున్, కారం రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి

దమ్మపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజనం కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు, బిల్లులువెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మందలపల్లి గ్రామ సమన్వయ కమిటీ కే జయఅధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలతో చాలీ చాలని వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నప్పటికీ సక్రమంగా వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీరికి కనీస వేతనం రూ.26వేలు, చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మందలపల్లి గ్రామ సమన్వయ కమిటీ అధ్యక్షులుగా భవాని, జయలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రఘు, మల్లేశ్వరి, సుగుణ, రామారావు, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి పుచ్చకాయల నాగరాజు మృతి

**నివాళులర్పించిన**

**పువ్వాళ దుర్గాప్రసాద్**

**యాదవుల సమస్యల పరిష్కారానికి**

**నాగరాజు చేసిన సేవలు**

**మరువలేనివి**

**పుచ్చకాయల వీరభద్రం యాదవ్**



కామేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామా నికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, యాదవ సంఘం ప్రతినిధి పుచ్చకాయల నాగరాజు గురువారం మృతి చెందారు. నాగరాజు గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందారు.ఆయ న సింగరేణి ఉద్యోగిగా పనిచేసి పదవి విరమణ పొందారు.నాగరాజు సింగరేణి కార్మిక సంఘంలో క్రీయశీలక పాత్రను పో షించి కార్మికుల న్యాయపరమైన సమస్య ల పరిష్కారానికై విశేష కృషి చేశారు.అదే విధంగా తాళ్లగూడెం గ్రామం తో పాటు ఇల్లందు పట్టణంలో యాదవ్ కులస్తుల పలు సమస్యలను పరిష్కరించారు.నాగ రాజు మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్,తాళ్ల గూడెం సర్పంచ్ లకావత్ సునీత, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్, నల్లమోతు వెంక ట నరసయ్య,మద్దినేని రమేష్ బాబు, మల్లికార్జున్,టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు,యాదవ సంఘం నాయకులు,గ్రామస్తులు సంద ర్శించి ఆయన మృతదేహానికి నివాళుల ర్పించారు.నాగరాజు మృతి తీరని లోటు అని, వారి సేవలు మరువలేనివని కొని యాడారు.ఆయన మృతి పట్ల తీవ్ర సం తాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సా నుభూతిని వ్యక్తం చేశారు.




## ఉప సర్పంచ్‌కు సర్పంచ్ బాధ్యతలు

**జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అందజేత**

కారేపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



సింగరేణి మండలం బోటి తండా గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన బాదావత్ మంగీలాలకు సర్పంచ్ అధికారాలను ఇస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను ఉప సర్పంచ్ మంగీలాల్, వార్డు సభ్యులు మంగీలకు గురువారం ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లోగ్రామపంచాయతీ బోటి తండా సర్పంచ్ గా ఎన్నికైన భూక్య తులసి రామ్ జనవరి 21వ తేదీన మృతి చెందారు. దీంతో గ్రామపంచాయతీ నిర్వహణ బాధ్యతలను ఉప సర్పంచ్ గా ఉన్న బాదావత్ మంగీలాల్ కు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినారు .అదేవిధంగా ఉప సర్పంచ్ గా ఎన్నికైన బాదావత్ మంగీలాల్ సర్పంచ్ పదవి బాధ్యతలు స్వీకరించిన క్రమంలో పాలకవర్గంలో ఆరో వార్డు మెంబరు బానోతు మంగి కి జాయింట్ సిగ్నేచర్ అథారిటీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వైరాలో ఫోక్సో కేసు నమోదు

వైరా టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఓ వ్యక్తిపై ఫోక్సో కేసు వైరా పోలీసులు గురువారం నమోదు చేశారు. వైరా పట్టణానికి చెందిన ఉదరపు ప్రసాద్ అలియాస్ (ఉప్పు చేప) అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వైరా పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల అభివృద్ధిలో ఎంపీ విశేష కృషి

**జిల్లా నాయకులు ఇమ్మడి**

**ఘనంగా ఖమ్మం ఎంపీ జన్మదిన వేడుకలు**

కారేపల్లి. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




సింగరేణి మండలం లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మంజూరు చేసిన నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారుమండల కేంద్రంలో స్థానిక సినిమహల్ సెంటర్ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ...జిల్లా అభివృద్ధి కి ఎంపీ రఘురామ్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.మండలంలో గడిచిన రెండు సంవత్సరాలలో మండలానికి ఎన్నో నిధులు తీసుకువచ్చారని అన్నారు మండలంలో యన్.ఆర్. ఈ. జి, యస్ నిధులు పెద్దయెత్తున తీసుకువచ్చారని అన్నారు.అందులో భాగంగా కారేపల్లి గ్రామంలో సుమారు 2కోట్ల 50 లక్షల పై చిలుకు ఈ జి ఎస్ నిధులతో సిసి రోడ్లు వేయించారని అన్నారు.కారేపల్లి మణుగూరు సూపర్ పాస్ట్ ఎక్స్ ప్రెస్ కారేపల్లి లో స్టాపింగ్ లేకపోతే రైల్వే అధికారుల తో మాట్లాడి స్టాపింగ్ చేయించారని అన్నారు రాబోయే రోజులలో ఎంపీ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు.ధోని నాయక్ .సురేందర్ మానియార్. సట్టి వీరభద్రం.తోగర శ్రీను. అదెర్ల రామారావు. అదెర్ల అంజయ్య.మేకల కుమార్.సోమందుల వెంకన్న. కేసాగని బాలకృష్ణ. యల్లంకి సాయి.మేకల మల్లయ్య .బొండాల పెంటయ్య.పాలక వీరయ్య.మద్దేబోయిన మల్లేష్.పానుగంటి ఉపేందర్. బన్స్. రాసుమంటి రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి

**పంచాయితీ ద్వారా మోలిక వసతులు కల్పన**

**గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమ నరేష్**

కారేపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో నిర్వహించే ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయము నందు గురువారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ పర్యవేక్షణలో ఈజీఎస్ సోషల్ ఆడిట్ కు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పనులు జరిగే ప్రాంతాల్లో టెంట్లు నీటి సౌకర్యం మోలిక వసతులను కల్పిస్తామన్నారు. ప్రధానంగా రైతులకు ఉపయోగపడే విధంగా ఉపాధి పనులు ఉంటే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు వ్యవసాయ పనులకు ఇతర పనులకు ఉపాధి హామీ పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కూలీలకు సంబంధించి వేతనాలు చెల్లింపులు మస్టర్ల వేసే విషయంలో సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కూలీలకు ఎలాంటి నష్టం చూడడం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధి హామీ సిబ్బందిపైనే ఉంటుందన్నారు. గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ సభ్యుడు సురేష్ వివరాలు తెలుపుతూ గ్రామపంచాయతీలో 17 పనులకు సంబంధించి పనులకు 32 లక్షల 62వేల 575 గ్రామపంచాయతీలు రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో8 77 మంది కి జాబు కార్డు ఉండగా 470 మందికి పనులు కల్పించినట్లు తెలిపారు. నర్సరీ ప్లాంట్ కింద నాటిన 19464 మొక్కలు బతికినట్టు తెలిపారు. అయితే పంచాయతీకి కోటి 27 లక్షల రూపాయలకు పైగా నిధుల కేటాయింపు జరిగిన కేవలం 38 లక్షలు పనులు మాత్రమే పూర్తయినట్టు తెలిపారు. కాగా మల్లం వెంకటేశ్వర్లు ఇంటి నుండి కొత్త తండా వరకు జరిగిన జరిగిన పనుల్లో ఏడు లక్షలకు పైగా చెల్లింపులు జరిగినట్లుగా తెలుపగా అందులో అదనంగా 78634 రూపాయలు చెల్లించినట్లు గుర్తించామన్నారు. పలు పనులకు సంబంధించి రోజ్గార్ దివాస్ నిర్వహించలేదని పనులకు సంబంధించి కేవలం ఐదు పనులలో నేమ్ బోర్డు ఏర్పాటు చేశారని 12 పనులకు నేమ్ బోర్డు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటేశ్వరరావు ఈసీ సురేష్ ఉప సర్పంచ్ మంగ మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## క్రాంతి కళాశాలలో ఘనంగా వీడ్కోలు సభ

వైరా టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్ ఆర్ ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల లో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గలిగి సేవాభావం కలిగి అంకిత భావంతో చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పరోక్షంగా దేశ అభివృద్ధికి శాస్త్రీయ పద్ధతిలో తోడ్పడాలని,. ప్రపంచ దేశాల విద్య అవకాశాలను వినియోగించు కొని ప్రపంచీకరణ నేపథ్యంలో పోటీని తట్టుకోవాలని, ఆ రకంగా మీ తల్లిదండ్రులు మంచి పేరు తేవాలని అభిప్రాయపడ్డారు. అనంతరం మొదటి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ రెగ్యులర్ కార్యక్రమాలలో చొరవ చూపిన విద్యార్థులకు, ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత బహుమతి ప్రధానోత్సవం చేశారు. అనంతరం విద్యార్థులు ఆట పాట నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లింగారావు, మజీద్, వేణు, నాగలక్ష్మి ృ, చైతన్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు...

**సత్తుపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సత్తుపల్లి పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని యువత, శివాజీ సేన బాధ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయంతి సందర్భంగా ముందుగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ చిత్రాలతో, కాషాయ జెండాలతో అలంకరించిన వాహనాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. "ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై" నినాదాలతో సత్తుపల్లి పట్టణం మారుమోగింది. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగి ప్రజల్లో దేశభక్తి, ధైర్యం, స్వాభిమానం గురించి



అవగాహన కల్పించింది. అనంతరం బోసు బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ చిత్రపటానికి శివాజీ సేన బాధ్యులు పాలాభిషేకం నిర్వహించారు. పుష్పాంజలి ఘటించి మహారాజ్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ పరాక్రమం, పరిపాలనా నైపుణ్యం, హిందూ ధర్మ పరిరక్షణలో ఆయన పాత్రనువివరించారు. యువత శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువకులు మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశాలకు రంగం సిద్ధం

**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ గృహ ప్రవేశాలకు రంగం సిద్ధం చేసినట్లు మండల గృహనిర్మాణశాఖ అధికారులు సాయి పవన్, మమతలు తెలిపారు. మొదటి దశలో భాగంగా మార్చి 31 లోపు లక్ష్యాలను పూర్తి చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు పేర్కొన్నారు. కొన్ని స్లాబ్ దశలో ఉన్నాయని మరికొన్ని కలరింగులో ఉన్నాయని బిల్లులు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు వారి వారి ఖాతాలలో జమవుతున్నట్టు పేర్కొన్నారు. ఇసుక. ఇటుకలు. సిమెంటు ఎప్పటికప్పుడు చౌక ధరలలో వారికి అందుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు గృహ నిర్మాణాలు సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరిచే అధికారులకు తెలియపరుస్తున్నట్లు పేర్కొంటున్నారు. మండలంలో మొదటి దశలో 746 మంజూరు కాగా ప్రస్తుతం పలు దశల్లో నిర్మాణాలు ఉన్నాయని 15 ,20 రోజుల్లో పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందిస్తామని మరికొన్ని వెన్నవల్లి , తెలగవరం, చంద్రు పట్ల, మర్లపాడు, కృష్ణయ్య బంజర, పుల్లయ్య




బంజర, తూర్పు పడమర లోకవరములు, కొర్లగూడెం, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, రఘునాథ బంజర్, తదితర గ్రామాలలో గృహ ప్రవేశాలు అయ్యాయని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందిస్తూ ఉన్నామని సంతోషంగా బంధుమిత్రులతో గృహప్రవేశాలు జరుగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# మహిళా అభివృద్ధికి సహకరించండి

**- మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి**

**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మహిళా అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, పట్టణ కమిషనర్ రామ దుర్గారెడ్డి, మెప్మా టిఎంసి నరేష్ లను మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్లు గురువారం కోరారు. పట్టణ పరిధిలోని 17 సమాఖ్యలలో ఉన్న రిసోర్స్ పర్సన్ లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రిసోర్స్ పర్సన్ లకు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, అట్టి సమస్యను పరిష్కరిస్తానని త్వరలో జీవనోపాదుల కొరకు రుణ సౌకర్యం పట్టణంలోని అర్హత కలిగిన మహిళల కొరకు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ చిరు వ్యాపారులకు రుణాలు అందించేందుకు అధికారులతో మాట్లాడి వారి ఆర్థిక అభివృద్ధికి శాఖ



పరంగా తోడ్పాటు అందిస్తానని అన్నారు. పట్టణంలో ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంగా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని రిసోర్స్ పర్సన్లను కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సరే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల నాయకులు దామాల దయాకర్ రావు ,రిసోర్స్ను జొన్నలగడ్డ కుమారి, అనూష, శివనాగలక్ష్మి మ్మ, పద్మ ,లక్ష్మి మ్మ, సాహెదా బేగం, మంగమ్మ, కృష్ణకుమారి, పుష్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ మైనర్ కాల్వ వోద్దని... రైతులు ఆవేదన

**- వ్యవసాయ భూములు మీదుగా నిరుపయోగమైన మైనర్ కాల్వ**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు వినతి పత్రాన్ని అందజేసిన అన్నదాతలు**

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :**

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న మైనర్ కాల్వ వోద్దని. రైతులు ఆవేదనలు వ్యక్తం చేశారు. నిరుపయోగమైన మైనర్ కాల్వ వల్ల అన్నపూర్ణ స్వరూపమైన వ్యవసాయ భూములు కోల్పోవడం తప్ప... మేలు జరిగేదేమీలేదని. అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు పలువురు అన్నదాతలు విన్నవించుకుంటూ... ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం నర్సాపురం రెవెన్యూ పరిధిలోని రైతుల వ్యవసాయ భూముల మీదుగా సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాల్వ వెళ్లింది. కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు గుండె భారం దిగకముందే డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నుంచి వస్తున్న మైనర్ కాల్వ రూపంలో ఎదురు దెబ్బ తగలనోందని. సన్నకారు రైతులు ఆవేదనలు వ్యక్తపరిచారు. కొద్దిపాటి వ్యవసాయ భూములు మీదుగా గుర్తించిన కాల్వ వల్ల భూములు కోల్పోయి. రైతుల కుటుంబాలు రోడ్లుపాలై ఘోషించడం తప్ప... రైతన్నలకు



ప్రయోజనం లేదని. సాగులో ఉన్న భూములకు ఎన్నో ఏళ్లుగా రాముదు చెరువు, పెద్దమ్మ చెరువుల సాగునీరు అందుతోందని. ఏటా రెండు పంటలు పండింస్తూ... పలు రైతు కుటుంబాలు సంతోషంగా సుభిక్షంగా ఉంటున్నామని తెలిపారు. స్థానికంగా ఉన్న రెండు చెరువులకు లింక్ కెనాల్ను అనుసంధానిస్తే రైతులకు మేలు జరుగుతోందని వివరించారు. ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి. తక్షణమే చిన్న లింక్ కాల్వను నిలిపివేసి. రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, ఆత్మ కమిటి సభ్యులు దుబ్బాకుల రాము, బన్నె ఏసుబాబు, జగదీష్, కృష్ణారెడ్డి, అరుణ, కేశవ రెడ్డి, రంగారెడ్డి, కంచు ప్రసాద్, కేశవులు, సంజీవరెడ్డి, కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

# రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు

**పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

025 26 ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా, పెనుబల్లి మండలానికి రాయితీపై 7 రోటావేటర్లు ట్రాక్టర్ పనిముట్లకు బడ్జెట్ రావడం జరిగిందని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావలసిన రైతులు ది.20.02.2026 సాయంత్రం 5 గంటలలోపు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారి కార్యాలయం, పెనుబల్లి రైతు వేదిక నందు దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (వ్యవసాయ నిమిత్తము మాత్రమే), ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం ( జిరాక్స్), పాసుపోర్ట్ ఫోటోలు 2 అందజేయాలని విజ్ఞప్తి చేశారు.




# మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు....

**సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపాలిటీ నూతన చైర్పర్సన్ గా, ఎన్నికైన మహమ్మద్ రెహనా బేగం కమల్ భాష, వైస్ చైర్ పర్సన్ గా బొంతు సుమలత వేణు లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివ వేణు దంపతులు గురువారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని బెతుపల్లి గ్రామంలోని శివవేణు స్వగృహంలోని చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బేతుపల్లి, రామ గోవిందాపురం , రామానగరం, పాకల గూడెం , గ్రామ సర్పంచులు దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) మందపాటి మోనిక రెడ్డి, ఒంటెద్దు వెంకటమ్మ, ధారావత్ సునీత, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, చీకటి చిట్టి రావు, తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం

**కల్లూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పధో మున్సిపల్ కౌన్సిలర్ రోడ్డు కాలనీ నుండి మేజర్ టు పై పదిమంది లస్కర్లు గత ఐదు రోజుల నుంచి మూడు కిలోమీటర్ల రోడ్ల మందం చెట్లు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్ఎస్పీ కెనాల్ నుండి గ్రామం వరకు చెట్లు తొలగించడం పట్ల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మంగపేట పీహెచ్సీలో ఘనంగా శ్రమదానం

**ములకలపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



డాక్టర్ తుకారం రాథోడ్ ఆదేశాల మేరకు మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో గురువారం ఘనంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల మూడవ గురువారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సిబ్బంది అందరూ కలిసి ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. మండలంలోని 9 సబ్ సెంటర్ల పరిధిలోని ఏఎన్ఎమ్ లు, ఎం ఎల్ హెచ్పి లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు మరియు పీహెచ్సీ వైద్యులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రి లోపలి గదులతో పాటు వెలుపల ఉన్న పరిసరాలను పూర్తిగా శుభ్రం చేసి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది కలిసి వంటవార్పు నిర్వహించి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం సిబ్బంది మధ్య ఐక్యత, సమన్వయాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కళ్యాణ్, ఫీల్డ్ స్టాఫ్, సూపర్వైజర్లు మరియు ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మా రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు...

.తిరుమలాయపాలెం, ఫిబ్రవరి19 (ప్రభాత వార్త)

రుమలాయపాలెం మండలంలో ఫార్మ (ఎరువులు విత్తనాల పెస్టిసైడ్స్ రిజిస్ట్రేషన్ పై) రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సంచాలకులు మట్టపల్లి సతీష్, మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాంరెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు చేసినారు. గురువారం ఏలువారిగూడెం, బీరోలు, బచ్చోడు, రాజారం గ్రామాలలో పర్యటించి ఫార్మా రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు మట్టపల్లి సతీష్ ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి రైతు



కూడా తమ ఫార్మా రిజిస్ట్రేషన్ ని ఉంచుకుంటేనే ప్రభుత్వము నుండి అందవలసిన ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేసినారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ పరికరాలు అందించటం ప్రభుత్వ లక్ష్యం నియమావళి ప్రకారం రిజిస్ట్రేషన్ లేకుండా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లైతే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను ఈజీగా పొందవచ్చు అని తెలిపినారు. యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దని, సెంటర్లలో ప్రస్తుతం అన్ని సెంటర్లలో యూరియా అందుబాటులో ఉన్నదని, ఆయా సెంటర్లో నుండి యాప్ ద్వారా నమోదు చేసుకొని పొందవచ్చని తెలియజేసినారు యూరియా కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు మట్టపల్లి సతీష్ తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




## రామమందిర నిర్మాణంకోసం విరాళం అందించిన మాజీ సర్పంచ్ దంపతులు...



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 19(ప్రభాత వార్త)

బచ్చోడు గ్రామంలో రామమందిర నిర్మాణం జరుగుతున్న సందర్భంగా గ్రామస్థులు నిర్మాణం కోసం తమవంతుగా కృషి చేద్దామని విరాళాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ పుట్టబంతి రేణుక ఉపేందర్(వసంతం) దంపతులు నిర్మాణంలో భాగంగా తమవంతుగా రూ.10,016/ (పదివేల పదహారు) విరాళం చిందించి వారి యొక్క భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కు ప్రతిపాదనలు

### జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ను 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా అఫ్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వంకు ప్రతిపాదనలు కోరినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కే.రాజశేఖర్ గౌడ్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలను ఆయన కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో రాజశేఖర్ గౌడ్



మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ను అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం వివరాలు కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఆఫ్ గ్రేడ్ కు సంబంధించిన వివరాలను పంపించినట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా రోగుల సంఖ్య కలిగిన నేలకొండపల్లి సీహెచ్ సి ని 50 పడకల ఆసుపత్రిగా చేయాల్సిన అవసరం ఉందని తాము కూడ రిఫర్ చేసినట్లు చెప్పారు. దీని వలన వైద్యులు, సిబ్బంది, బడ్జెట్ అన్ని పెరుగుతాయని అన్నారు. దీంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. శ్రస్త చికిత్సలు, ప్రసవాల సంఖ్య ను పెంచాలని సూచించారు. ఇందుకు అవసరమైన మెటిరియల్ ను కొనుగోలు చేసేందుకు రూ.15 లక్షలతో అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్స్ ను వినియోగించుకోవాలని అని చెప్పారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మంగళ, డాక్టర్ కే.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

బిజెపి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన తల్లాడలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాల భారతి విద్యార్థులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ అనంతరం మండల అధ్యక్షుడు వల్లా నాగులు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వల్లా నాగులు, నాయకులు ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావు, రాయల రమేష్, పెరిక కిరణ్, బస్విరెడ్డి, సత్యనారాయణరెడ్డి, చౌడా నాగేశ్వరరావు, నరేంద్ర, బాబూరావు, కటికి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ వెల్లడించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం నేలకొండపల్లి నందు బిజెపి, పలు హిందు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటం పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రసాదం వితరణ కార్యక్రమంను



ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ సామ్రాజ్యంను సాధించిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ మంచి పరిపాలకుడన్నారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసహసాలు ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. మత సహనం పాటించటమే కాకుండా మహిళలకు రక్షణ కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్, బిజెపి పార్టీ నాయకులు, పలువురు బిజెపి, హిందూ సంఘాల నాయకులు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, కె.స్వామిదాస్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తంగెళ్ల సతీష్, జెల్లా సురేష్, కె.అప్పారావు, తేజావత్ మల్లిఖార్జున్, ఎలిగేటి గిరి, కందరబోయిన వెంకటరమణ, భూలక్ష్మి, రమాదేవి, మూడు రమేష్, ఉదయ్, నాగరాజు, వీరు నాయక్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గృహాలను పరిశీలించిన హడ్కో అధికారులు



తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర హడ్కో పథకంలో భాగంగా మంజూరైన గృహాలను మంగాపురంలో పరిశీలించారు. ఈ మేరకు నిబంధనల ప్రకారం ఇళ్ళు నిర్మించారా లేదా వారి ఖాతాలో జమ అయ్యాయా లేవా అనే వివరాలను స్వయంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ అమన్‌కుమార్, హౌసింగ్ డిప్యూటీ ఈఈహెచ్ జగ్గం, సాయిరాం రెడినడ, ఏఈఈ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో దిరిశాల భద్రయ్య ఏడవ వర్ధంతి

తల్లాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



దివంగత జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దిరిశాల భద్రయ్య ఏడవ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్వవం వద్ద ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్, కెవి, తదితరులు నివాళులర్పించిన ఆయన సేవలను కొనియాడారు.

## రికార్డులను పక్కాగా నిర్వహించాలి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:

కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్‌తో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ సెక్షన్, ఇతర విభాగాల సహాయకుల వద్దకు వెళ్లి రికార్డులు, ఫైల్స్ తదితర వివరాలను అడిగారు. అంతేకాకుండా భూ భారతిలో ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని సంబంధిత సెక్షన్ క్లర్క్‌ను ఆరా తీశారు. సిబ్బంది కార్య స్థానంలో ఉండాలని చెప్పారు. కార్యాలయ రికార్డులు పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్, ఎఫ్ఆర్ఎస్ అమలు పట్ల అధికారులకు ప్రత్యేక అభినందనలు
- పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ

**ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



మన పిల్లలను ఎటువంటి పాఠశాలలకు పంపాలనుకుంటామో ఆ స్థాయిలో పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు సంతోషంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశ్యంతో పిఎం శ్రీ పాఠశాలల కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండే విధంగా పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలలో పఠన సామర్థ్యాలు పెంచేందుకు ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ఎఫ్.ఆర్.ఎస్. అమలులో కూడా మంచి పని తీరు చూపించారని అధికారులను జాయింట్ సెక్రటరీ అభినందించారు. మన పిల్లలను కూడా పీఎం శ్రీ పాఠశాలలకు పంపే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలో 2 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందని, దీని పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ సెక్రటరీ సూచించారు. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాల కాన్సెప్ట్ తీసుకొని వచ్చిందని, ఈ అంశాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 28 పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్ కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, దీనికి ఒక పరిష్కారం కనిపెట్టాలని, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పీఎం శ్రీ క్రింద ఖమ్మం జిల్లా పరిధిలో 28 పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో మెరుగైన ఫలితాలు సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఇంప్రూవ్ చేసుకుంటున్నామని అన్నారు. పీఎం శ్రీ నిధులతో పిల్లలను ఇండస్ట్రియల్ టూర్ తీసుకొని వెళ్లడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులను గమనించి పిల్లలు వేగంగా పరిజ్ఞానం పెంచుకుంటున్నారని కలెక్టర్ అన్నారు. పీఎం శ్రీ క్రింద జిల్లాకు కేటాయించిన కోటి 15 లక్షల నిధులలో ఇప్పటి వరకు కోటి 7 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ తమకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించి ఎప్పటికప్పుడు యూ.సి. సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బడి బాట కార్యక్రమం ఆధారంగా దాదాపు 3 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పీఎం శ్రీ పాఠశాలలో స్కౌట్, గైడ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం అమలు ద్వారా పిల్లలకు వివిధ సంస్కృతి అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లీడర్షిప్, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో టీచర్స్ పోస్ట్ ఖాళీ ఉండకుండా భర్తీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టామని, పిల్లలు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు సైతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా నమోదు చేస్తున్నా మని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గత ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో జరిగే 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యార్థులకు తప్పనిసరిగా రీడింగ్ స్కిల్స్ అందాలనే లక్ష్యంతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టామని అన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా ఫొనెటిక్ తో పిల్లలకు కాంప్రెహెన్షన్ స్కిల్స్ పెంచేందుకు చర్యలు చేపట్టామని, దీని కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్రమ క్రమంగా పిల్లల పఠన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని అన్నారు. పాఠశాలలో నెలకు ఒక శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తూ ఆ రోజు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు టూరిస్ట్ స్థలాలు, పరిశ్రమల టూర్ రెగ్యులర్ గా విజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలకు యోగా, వ్యాయామంపై అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ప్రాథమిక దశ నుంచే పిల్లలు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా పీఎం శ్రీ పాఠశాలలో కూడా ఏఐ లెర్నింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ కూడా ఉపాధ్యాయుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రంగంలో పూర్వ ప్రాథమిక విద్య లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కొంత తక్కువగా నమోదు అయ్యేదని, ప్రస్తుత సంవత్సరం నుంచి జిల్లాలో 28 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, డిఈఓ చైతన్య జైనీ, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారుల విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఫిసికల్ ఎడ్యుకేషన్ , దోమలగూడ లో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాలలో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు. దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు . విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలం మండలానికి చెందిన జైష్ణవి డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి సాధించగా, అదే మండలానికి చెందిన చాతుర్య ద్వితీయ స్థానం పొందారు. దమ్మపేట మండలం నుండి శశిముఖ శ్రీ హర్షవర్ధన్ 50 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహుమతి సాధించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసిఫ్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించగా, చరణ్ డిస్కస్ త్రోలో ద్వితీయ బహుమతి సాధించారు. లక్ష్మీదేవిపల్లి మండలం నుండి అనురాధ లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి సాధించగా, మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ బహుమతి పొందారు. చుంచుపల్లి మండలం నుండి సాయిచరణ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. మణుగూరు ప్రాంతానికి చెందిన భవాని లెమన్ అండ్ స్పూన్ పోటీలో ద్వితీయ బహుమతి, అనిత తృతీయ బహుమతి సాధించారు. మొత్తం నాలుగు ప్రథమ, నాలుగు ద్వితీయ, మూడు తృతీయ స్థానాలతో జిల్లా దివ్యాంగ విద్యార్థులు 11 పతకాలను సాధించి విశేష ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు యస్.కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకులు సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభకర్, నాగలక్ష్మి, జానకి, నాగశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరాలి

- ప్రతి ఇంటా ఒక ఛత్రపతి జన్మించాలి
- మొఘలుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు శివాజీ
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- ఖమ్మం ఛత్రపతి జయంతి ఉత్సవాలు, భారీ ర్యాలీలు

**ఖమ్మం ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**



ఛత్రపతి శివాజీ మహారాజు కనబరిచిన అసమాన శౌర్యం, హిందూ ధర్మ రక్షణ కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటం నేటి యువతకు, ప్రతి హిందువుకూ ఆదర్శప్రాయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం ఒకటో పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. నగరంలో యువత పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. గాంధీచౌక్ లో మరాఠీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో విదేశీ మొఘులాయిలు భరతమాతపై దండెత్తి మన సనాతన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తూ, హిందూ సోదరుల మీద, మహిళల మీద దారుణమైన మారణహోమానికి పాల్పడుతున్న కష్టకాలంలో ఆనాటి మాతృమూర్తి జిజియాబాయి ఒక మహా వీరుడికి జన్మనిచ్చారని ఉద్వేగంగా కొనియాడారు. మొఘలులను ఎదిరించే శక్తి మనకు లేదన్న భర్త మాటలను సైతం కాదని, ఈ గడ్డపై హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే అత్యంత బలమైన సంకల్పంతోనే ఆమె శివాజీకి జన్మనిచ్చారని నాయకులు గుర్తుచేశారు. చిన్ననాటి నుంచే శివాజీకి ధర్మాన్ని, పౌరుషాన్ని, యుద్ధ తంత్రాలను నూరిపోసి ఒక అజేయ యోధుడిగా జిజియాబాయి తీర్చిదిద్దారని ప్రశంసించారు. శివాజీ తన జీవితకాలంలో ఏనాడూ శత్రువులను చూసి వెన్నుచూపలేదని, అద్భుతమైన గెరిల్లా యుద్ధ తంత్రంతో బలమైన శత్రు మూకలను మట్టికరిపించి హిందూ సామ్రాజ్యాన్ని కాపాడారని వారు గర్జించారు. మహిళలను మాతృమూర్తులుగా గౌరవించే అత్యున్నత వ్యక్తిత్వం ఛత్రపతి సొంతమని కీర్తించారు. ఒకటో పట్టణ అధ్యక్షుడు గడిల నరేష్ అధ్యక్షత వహించిన ఈ జయంతి వేడుకలలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పార్టీ పెద్దలు, హిందూ దళాల నాయకులు, మహిళా మోర్చా సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ ఉత్సవంలో రవీందర్ , మొతుకూరి వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, కొణతం లక్ష్మీనారాయణ, మధు, విజయరామ్ , శ్రీను, రాము, మహేందర్, జనార్దన్, సురేష్, చారి తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఒక లక్ష రూపాయలు విరాళం




మణుగూరు,, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:

మణుగూరు లయన్స్ లయన్స్ క్లబ్ జెడ్ సీ ముత్తంశెట్టి నాగేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం నిరుపేదలైన సంతవురి మంగా, రాజు కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం స్లాబ్ వేసుకోవడానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, లయన్స్ క్లబ్ ఆఫ్ విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు సెక్రటరీ ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## దివ్యాంగుల రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన దుర్గాభవాని

### - జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:

అశ్వాపురం మండలంలోని జగ్గారం గ్రామ నివాసి దుర్గా భవాని రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించినందుకు సమీకృత గ్రామీణాభివృద్ధి సంస్థ భద్రాచలం వేదికగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటేల్ ప్రశంసించి సన్మానం చేశారు. ప్రశంసా పత్రం సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో చాలా మంచి స్థాయికి చేరి ఎందరికో ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గారం సర్పంచ్ సున్నం తిరుపతమ్మ, ఉప సర్పంచ్ లకేల రమేష్, ఊకె సాయి దుర్గ భవానికి అభినందనలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామ వాస్తవ్యులు దేరంగుల రాము నాగమణి దంపతుల కుమార్తె దుర్గ భవాని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో హైదరాబాద్ లోని



దోమల గూడ ప్రభుత్వ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల ఆటలపోటీలలో మణుగూరు భవిత స్కూల్ యందు చదువుకుంటూ లెమన్ అండ్ స్పూన్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచినందుకు గ్రామ ప్రజాప్రతినిధులుగా తమకు గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత ప్రతిభతో రాణించాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:

గొల్లగూడెం యూత్ అధ్వర్యం లో గొల్లగూడెం గ్రామపంచాయతీలో పరాక్రమశాలి,ధర్మరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గొల్లగూడెం ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి యూత్ సభ్యులకు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం మరియు హిందూ ధర్మరక్షణలో చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు గజ్జి రాంప్రసాద్,గజ్జి మనోజ్,బండారి నవీన్,జటంగి



నాగేష్,వీరబోయిన సంపత్,జక్కుల గణేష్,దుబాకుల రవి,మల్లెబోయిన వెంకటేష్,గజ్జి లోహిత్,దుబాకుల వినయ్,ఎర్పుల అనిల్,అనుబత్తుల జగన్,వీరబోయిన సతీష్,పోతురాజు జస్వంత్,రాసాల ధనుష్,అనుబత్తుల వేణు,ఎల్లబోయిన శ్రీశంత్,తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అణుశక్తి విద్యా దీప్తి - అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ 57వ వార్షికోత్సవం

### - హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 19:

మణుగూరు భారాజల కర్మాగారం పరిధిలోని అశ్వాపురం గౌతమి నగర్ కాలనీలో అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ 57వ వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మణుగూరు భారాజల కర్మాగారం జీఎం జి శ్రీనివాస్ ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణుశక్తి రంగంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులు అవసరమని పేర్కొన్నారు. అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు కేవలం విద్యనే కాకుండా శాస్త్రీయ



దృక్పథం, క్రమశిక్షణ, దేశభక్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నాయని అభినందించారు...జీఎం జి. శ్రీనివాస్ మాట్లాడుతూ మణుగూరు భారాజల కర్మాగారం దేశ అణుశక్తి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. భారాజల ఉత్పత్తి దేశ అణు విద్యుత్ కేంద్రాలకు అత్యంత అవసరమని, ఈ కర్మాగారం ద్వారా దేశ శక్తి భద్రతకు బలమైన పునాది ఏర్పడిందని పేర్కొన్నారు. కర్మాగారం పరిధిలో ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు (ఏఈఈ ఎస్ )ప్రత్యేక కృషి చేస్తోందని అన్నారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:



మణుగూరు మండలంలోని మెయిన్ రోడ్ టెలిఫోన్ ఎక్స్ చేంజ్ వద్ద ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సమీపంలో ఛత్రపతి శివాజీ చౌరస్తాగా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి. నియోజకవర్గం నాయకులు పొడియం బాలరాజు, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, పున్నం బిక్షపతి లింగంపల్లి రమేష్, మెరుగు రవీందర్ నాథ్, యువసేన అధ్యక్షులు దుర్గి బ్రహ్మ తేజ. సూత్రపు నాగభూషణం, కర్నేటి మారేష్, భోగ వెంకటేశ్వర్లు, కుంట రవికుమార్, ఉప్పల భాను ప్రకాష్, నిఖిల్, కట్టు నరేష్, పొడపగంటి సాంబ, పోలోజు లోకేష్ చారి, చక్రి, దాసరి వెంకటేశ్వర్లు, గెరిటపు సుదర్శన్, బీర రమేష్, దూళిపూడి శివప్రసాద్, పార్టీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై తహశీల్దార్‌కు మెమోరాండం

పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పలు రోడ్ల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కు మెమోరాండం అందజేశారు. మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్డు నుంచి లంకాసాగర్ కు వెళ్ళే రోడ్డు దుస్థితిపై మరియు లంకాసాగర్ నుంచి చింతగూడెం (ముత్తగూడెం) వరకు ఆర్అండ్ బి శాఖకు చెందిన రహదారుల దుస్థితిపై అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు గురువారం తహశీల్దార్ జి. వీరభద్రనాయక్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు చలమాల విఠల్ మాట్లాడుతూ లంకాసాగర్ క్రాస్ రోడ్డు నుంచి లంకాసాగర్ వరకు వెళ్ళే రోడ్డు పనులు ప్రారంభించి మూడు సంవత్స రాలు గడుస్తున్నప్పటికీ రోడ్డు పనులు పూర్తి చేయడం లేదని దీంతో అనేక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదే విధంగా లంకాసాగర్ నుంచి ముత్తగూడెంకు వెళ్ళే రోడ్డు సైతం రోడ్డు పనులు ప్రారంభించి ఏడు ఎనిమిది సంవత్స రాలు కావస్తున్నా నేటి వరకు పూర్తి కాకపోవడంతో ఆ గ్రామాల ప్రజలు అనేక అనారోగ్య శ్వాసకోశ సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను, సమస్య తీవ్రతను ఎన్ని సార్లు తీసుకువెళ్ళినా పరిష్కారం కావడం లేదన్నారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రెండు రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోతే అఖిల పక్షం ఆధ్వర్యంలో రింగ్ సెంటర్లో రిలే నిరాహార దీక్షలకు దిగనున్నట్లు తెలిపారు. అప్పటికీ పరిష్కారం కాకుంటే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడవిమల్లెల మాజీ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్, సూరయ్య బంజర్ తండా ఉప సర్పంచ్ మూడు వసరామ్, బోజ్యా, వాంకుడోత్ మురళి, భుక్యా శివ, గుగులోత్ వెంకటేశ్వరరావు, కృష్ణ తదితరులున్నారు.